పీఠిక.

"క్షమాసారాహిసాధవః"

క్షమాగుణముత్తమోత్తమగుణము. ప్రస్తుతకాలమున గవులనేకులు బహువిధములగు నాటకములు, నవలలు పద్యగద్యకావ్యములు రచించుచున్నారు. ఎల్లరకు రుచించునట్లు గ్రంథమురచించుట నాబోటికి దుస్సాధ్యము. శక్తికొలదిం జేసితిని. పుస్తకము కొంతచదువగానే తమకిష్టమైన రసముగలదని మెచ్చుకొనుటగాని యిష్టముగాని రసముగలచోట నొచ్చుకొని పుస్తకముమూసివేయుటగాని రసజ్ఞతగాదు. గ్రంథము సాంతముగా జూచి గుణదోషములు నిర్ణయించుట సరసులకుచితము. ఈపుస్తకము, పురుషులు, స్త్రీలు, బాలురు, బాలికలు, భక్తులు, పండితులు, కవులు మొదలగువారందఱు చూడదగును. కావున నోరిమి గలిగి దీనిని సాంతముగ జూతురని సుజనుల వేడెద.

కాకినాడ,
11—10—1913.

ఇట్లు విధేయుడు,
మంగు వేంకటలక్ష్మీనృసింహరావు

శుద్ధపత్రిక.

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.	పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
1	15	వి	లి		26	అడ	అడు
2	22	ని	లి	24	3	క్యా	వ్యా
3	5	ప్రి,	న,		9	మా	యా
4	5	న్న	స్న		14	య్యాడ	య్యాడవి
5	6	తి	త్రి	26	23	డ	ద
6	2	జ్ఞ	స్న	28	8	చిన	చవి
	13	జూ	చూ	29	4	చు	దు
7	13	హాస్మీ	హ్యాఫీ	30	7	పతులు	పతుల
[illegible]	16	ను	ద	31	18	వే	ప్రే
	17	ప్త్ర	స్త్ర		27	విని	విను
13	12	ట్టు	ట్లు	32	4	నీని	నిని
	15	టేయు	టేదయు		11	వేసవి	వేసలి
14	15	వ	న		13	కత్తె	కత్తెలు,
	3	ని	వి		21	బఱి	మఱి
16		గ	క		23	పువు	పు[illegible]
	22	ను	న		24	మొుల	[illegible]
17	3	వి	ని		25	వె[illegible]	[illegible]
	19	విని	ని		26	[illegible]	[illegible]
18	23	పను	పసు	33	2[illegible]	[illegible]	[illegible]
	5	శుండు	శుండ	34	[illegible]	[illegible]	[illegible]
19	6	చ్ఛ	చ్ఛు	35	[illegible]	[illegible]	[illegible]
	9	ద్రో	వ్రో				
20	22	నార	వారు				
	26	మున	మొున				
21	13	[illegible]వ్యాని	జవ[illegible]				

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.	పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
47	19	ధర	రథ				
48	23	ప్రాకి	ప్రా				
59	22	శై	శ్రై				
62	27	సుప	సువ				
63	13	హీర	హీర				
68	20	నవి	నవి				
69	16	నస్య	సస్య				

శ్రీరామాయ నమః.

శ్రీకృష్ణభక్తసంవాదము.

ఉ. శ్రీకృష్ణా కమలాక్షా । లోకైకప్రభవప్రణ్య లోకప్రియా
నీకుం జేమ్రొక్కెద శుభచరి। తా కరుణాకరుఁడ నన్ను దాసుంగనుమా.
గీ. రారసనుఁ బ్రోవఁ గృపను నారాయణుండ । వాసుదేవుండ యుభయ
మీరావయ్య నీదు । భక్తిసలయింప నీసొంపు వసుధపైని । చెంపు
కెందగాగల దెమోయించుపు లెన్న.

1. కేశవ కశబ్దవాచ్యుఁడగు బ్రహ్మయును ఈశశబ్దవాచ్యుఁడగు శివునికినిగా రణమగుటచేనన్ను గేశవుఁడందురు. మంచి కేశములుగలవాఁడవగుట గేశవుఁడం దురు. నీనామంబులనేకంబులు. ఒక్కమాఱుండఱు దలంపఁదొరకొనిరేని లోటులేకుండ దొరుకుటకొక్క యిన్నినామంబులు. విష్ణుభక్తులు నిన్ను నారాయణుఁడందురు. శైవులుశంకరనారాయణుఁడందురు. ఇక్కపొఁహరిహరు లు, వేంకటశివుఁడు, శివరాముడు. రామలింగమునియు నామంబులుగ లవు. మఱికొందఱు రామబ్రహ్మము, కృష్ణపరబ్రహ్మము, ననియునం దురు. కొందఱుకృష్ణాచార్యులు, ఇట్లు నీవు, వైష్ణవుడవు, శైవుడవు, ద్వై తివి, అద్వైతివి యునై సంకరుఁడవైతివి.

నీకే సంకరము లేకుండ కృష్ణాయని పిలిచెద. నీవు రాముఁడవై యుంటి వో, నిన్ను బట్టభయమగు సాపాటు రాముఁడవై, దేవునిలాగున నొకచోట గూర్చుండుము.

మాచిన్నికృష్ణునితో నేబ్రొద్దుపుచ్చికొందు. రామా నీవు పెక్కులి క్కట్టులంబడి మాయమ్మంగష్టపెట్టి ప్రజలను దుఃఖములో ముంచి యడ వులకరిగి పడరానిపాట్లుపడితివి. ఇప్పటికిదలచుకొన్నను దుఃఖముఃపొరలి పొర్లి వచ్చును. నిన్నా కథను జదివినప్పుడు బహుభంగుల ననరానితిట్లుతి ట్టితి. కావున నీవు నాయొద్దఁబడకు, కృష్ణునే స్మరింపుము. అదియు మేలగు.

కృష్ణుడు వినకున్నం బెట్లు గావగ సరియేని, బుగ్గగిల్లియేని, యొక్కలెంపకా యగొట్టియేని, రవంత వెన్న బెట్టియేని నాపని జేయించుకొందు.

అని భక్తుడు కృష్ణుని బిలుచుచున్నాడు.

రారా కృష్ణా. చక్కగా బద్మాసనము వేసికొని కూర్చుండు. శ్రద్ధగా నేను జెప్పెడిదానిని విని నాకు బదులు చెప్పుము.

శ్రీకృష్ణుడు—నాకు రవంత వెన్న బెట్టు.

భక్తుడు—అప్పుడే లంచమా.

శ్రీకృ—నీవు పెట్టుదవంటి. అది తినుచున్న శక్తిగలుగును.

భ—చాలా కాలమునుండి నీవు నాతో జతకూడియుంటివి కదా. జరిగినదేమో జరిగినది. జరుగనున్నది కొంచెము కాలము మాత్రమున్నది. కడచిన కాలమంతయు నీయిష్టము వచ్చె జరుపుకొంటివి. నిన్ను నమ్మినందునకు బాగుగనే చేసినావు. ఇక నీగుణములు, నీచేష్టలు నేను వెల్లడి జేయకమానను. నాకు గనుపించెదవేని కట్టిపెట్టెనా, అందుచేత నేకానరావు. నానోటికసికి అన్ని దిట్టెదను; నీకంటె నాకు లోకులెవ్వరు. గోచికిమించిన లేమి లేదు. ఈతకు మించిన లోతు లేదు కదా. అట్లు చేసితివి. నీమోమాటమికేల నాకు. నా మడిమాన్యములు లాగికొందువా. నాకుటుంబము పోషింతువా. నాకు సిరిసంపదలిత్తువా? మోక్షమిచ్చెదవా? నిను గాళ్ళుబట్టికొని బతిమాలను. ఆమదాని కాళ్ళకు మొక్కెడు నీకాళ్ళకు మొక్కిన నాకు ఫలమేమి. నరకమునను జెదవా? యంచు. నీకంటె మొండిని నేను. ఇప్పుడు నీకు సంతోషముగనున్నదిగదా? నీకనులు చల్లనై యున్నవిగదా? కుంజడుగు నూరాకుదిని దుర్వాసునికట్లు కడుపు నుబ్బింపుమని నేనుగోరను. ద్రౌపదికివలె నేయని చీరలుగావలెనని కోరను. కుచేలునివలె జేయుని సొమ్మునిమ్మని వేడను. వెన్న బెట్టి, పూలదండ వేసి, గంధము బూసి, యెంగిలిపండ్లు బెట్టి బెల్లించినై కృతమాయుమనియుడుగ.

చిన్నవానిగనొక్కని జేసి నిర్బంధించినాడనుకొంటి. బలిని నడుగుకొన్నప్పుడు నీవు దోసెడు నువ్వు బిచ్చినాడు. హిరణ్యకశిపుని జంపినప్పుడు సాహ్యమెవరు

కృష్ణా నీకొక్కటి వేడెద. అదినాపనిగాదు. నీపనియే సుమీ, పట్టుచీర యొకటిచ్చి నీవుఁ గట్టుకొని దీసిగినట్టున్నా కొప్పించవలసివచ్చినది. నినుబతి మాలుటయ్యె. యేమిచేయుదును. నీవుచేసితివా చేయుము. లేదేనియిక మీఁదనాకు నీకుజత చెల్లు ఇంతే కాదు.

క॥ ప్రియముగ స్త్రీయముగుటనుసృష్టి, యమయ్యెనుసేకఘనటుపిమ్మటగనుమా
నయముమైయుండినగోనదగు, బయలుననన్నింతుమూను పైనల వెలకున్॥

౨. కమలామనోహరా? నారాయణా. నారములనగా జలములు అందుండుటంజేసి నిన్ను నారాయణుఁడందురు. నారములనగా జీవాత్మలు. అవినీయందును, వానియందు నీవునుండుటంబట్టి నారాయణుండన బరగితివి.

కృష్ణా—చంద్రబింబంబుడంబునుమించు మోమునగలకలనవ్వు వెన్నలనీతోడి గోపకుమారుల నేత్రోత్పలములవికసింపజేయ, బుండరీకవిశాలములగు నీనయనకటాక్షవీక్షణము వైరులకు ధైర్యమునన్నము సేయ నుదుటముంగురులకుందోడై నీలాలరావిరేకనటననూడ ముల్లనాలిము వ్వలరవళిగజ్జెలమ్రోతతో జెలిమిజేయ జిందులుద్రొక్కుచువచ్చి తల్లిచల్లజేయుచున్నపుడు పిల్లనగ్రోవినెడముచంకక్రిందనిఱికించి యొడమ చెయ్యిపైన గిండిగుడిచెయ్యిబెట్టి వెన్న బెట్టుమనియడిగితివి. చేతినిండ వెన్న బెట్టినదిదిని కుండలోని వెన్నంతయు నొక్కమారె పెట్ట లేదని తల్లిపై నలిగిపోయెదు నీనెడచెయువులు చూడవేడుకయ్యెడుగాదే.

సర్వాత్మా నీవువటపత్రంబున క్షీరాబ్ధియందు బవళించితివట. అక్కడునీవొక్కడవేయుండితివట. అదియేసత్యమందము. సమస్తలోకములులయమందినవి. వటదళమెట్లువచ్చె. నీరెట్లువచ్చె, పంచభూతములున్నవా, వానికిగారణములగు మహదాదులున్నవా? అన్నియునుండలేదుమెట్లు. నీవేశిశువవై యుండు నీబొజ్జబిడ్డబ్రహ్మడెక్కడ. బ్రహ్మలేనిసృష్టియెట్లు. లక్ష్మియనపాయినిగదా? యెక్కడనున్నది. నీకుఁ దిన్నమెందుకు. యశోద చేయిజాఱిపడుదునేమో క్రిందబడుదునేమో యనినీకుభయమట. వటద

ఇట్టిమాటలుచెప్ప నోరెట్లొప్పెనో, విన్నవారునగుదురని నీకుసిగ్గైనలేక పోయెనే.

శ్రీ—భక్తుడా వినుము. కృతత్రేతద్వాపరయుగములు నాల్గునొక మారు తిరిగినది మహాయుగమగు. అవివేయి బ్రహ్మకొకపగలగు. అప్పుడు బ్రహ్మనాభికమలముననున్న కొమ్మకదళముపై నిద్రించును. పగటియట్లె రాత్రివేయి మహాయుగములకాలము జరిగినబ్రహ్మకుదెల్లవారును. అంతవరకు బ్రహ్మనిద్రపుచుండును. కాబట్టి బ్రహ్మయెప్పుడు నాబొడ్డునమ్మియుండును. అట్లెవక్షమున లక్ష్మియునుండును. అప్పుడున్న నారూపునకుదగినట్లు లక్ష్మికిని బ్రహ్మకును బరిమాణములుండును. కాబట్టి నీకొకసంశయముదీఱియుండును. బ్రహ్మకు సాయంకాలముగాగానే సూర్యుడేడుమూర్తులుదాల్చి తనకిరణములవలన మిగులవేడిమిబుట్టించి స్వర్గాదిమూడులోకములలోని జలమెల్లబీల్చును. పిమ్మట మహానలము పుట్టి స్వర్గమర్త్యపాతాళములను నాశనమొనరించును, అటుపైని మహావాయువుపుట్టి మేఘములంగలిగించును. వానివలన భూమియంతయు జలార్ణవంబగునట్లు వర్షముగురియును. ఆగాలివలననే మేఘములువిరిసి పోవును.

ఆచాలగాలిగోబ్రిలిస్తలునసిద్రించును. ఆనీటినుండి మఱ్ఱిచెట్టు పుట్టును. దానికిగొమ్మలు మొదలైనవికలవు. జలమునమునిగియున్నవి. అన్నిలోకాలులయమునొందవు. దీనికిదైనందినప్రళయమని పేరు. నేనావటపత్రమునందుబరుండి యోగనిద్రింబొందియుందు. అట్టిమొకనొకప్రళయమున మార్కండేయుండుదకములో దిరిగితిరిగి యలసివచ్చి నాముఖద్వారమున లోపలబ్రవేశించి గర్భమందు నూతేండ్లుదిరిగినాడు. అంతముగానలేకయ్యె. మరలవెలుపలికివచ్చి మహాత్మా నీవెవ్వడవిట్టి మహాజలమున వృక్షాగ్రముననున్న పర్ణమునవెట్లునిద్రించెదవు. నీప్రభావమత్యద్భుతము, అనిన నతనికి నే నిట్లంటి.

మార్కండేయామునివర్యా యేను నారాయణుండ జగత్కారణుం

పితృభక్తుండవగుటం జేసి మహానుభావుండవనియెంచి నాదివ్యస్వరూపముగ రుణించిచూపితి. ఇటుపైని నీయిచ్ఛవచ్చినట్లు చరింపుచుండుమని చెప్పితి.

భ.—అశరణశరణ్యా! యదువంశమున దేవకికడుపున గృష్ణుడవై పుట్టి పూతన, శకట, తృణావర్త, బక, కేశివ్యోమాసురప్రముఖులగూల్చితివి. కాళియుమర్దించి యమునాహ్రదంబు నిర్విషంబుగ జేసితివి. దావాగ్ని మ్రింగితివి గోవర్ధనగిరిమెత్తితివి. యమళార్జునంబులంఖండించితివి. కువలయాపీడమను గజము జంపితివి. చాణూరముష్టికులను మల్లురబడ గొట్టితివి. కంసుమడియించితివి. ఇంకననేక కార్యములొనర్చితివి. నిన్నొక్కటివేడెదనదియు నీవనియేసుమీ.

3 మాధవా! కమలామనోహరా? మాయనలక్ష్మి, లక్ష్మికినాథుడవవుటమాధవుండందురు. పుండరీకాక్షా నినుదలచినవశుచి శుచియగునట భక్తవాత్సల్యజలనిధీ, నన్నుగొంతకాలమొకులపని జెఱుపువానిగ జేసితివి. ఇప్పుడోరులవలననాకునావలననోరులకు బని చెఱుపు లేకుండజేసితివి. నాకు బనిలేదు కావున బాధ్రిద్దజరుగదు. నాకుబనిలేదు. నేనునీకుబ్రత్యుపకారమొనర్పలేని కృతఘ్నుడనగుదును. నీపనులకు విఘ్నమొనర్చుట ప్రతిక్రతిగాదా. నీవెక్కువపుణ్యాత్ముడవు గావున నాకొనర్చినమేలునకే జన్మముననె నీకుఫలముగలిగినది. కాని నీసాటిబ్రహ్మరుద్రులు పెదవివిఱుతురు. ఇంద్రాదులు చులుక జేయుదురు. లక్ష్మిమోము ద్రిప్పును. తక్కినచక్క అభోగులువేరిస్పవిఱుతురు. నేజెడగొట్టిన దేమందువేమో. ఎపుడునారయొద్దనుంచికొందు. నీశబ్దములు దోషములు వచింపుచుండుదు. పిలుచుచుండ బోవుగదా. చెప్పచుండ బోవుగదా, వినుచుండబోవుగదా. నాకంతె చాలును గజేంద్ర, ప్రహ్లాద, కుచేలాంబరీషాదుల నాయాకాలములలో గాచితివని పురాణములలో వ్రాసినారు. పాండురంగడవై పండరీపురమున వెలిసి భక్తులబ్రోచితివనిపింతు. ఇప్పుడెక్కడగానరావు. నీసత్యమెక్కడనిలుచు నీయందునమ్మక మెట్లుగలుగు. ఎన్నాళ్లకై నంగొన్నాళ్ళకు భక్తులకోరికదీర్చకేని కానుపించి నీమహిమజూపిభక్తులప్రతిభవనుమాడనున్న నీవుదేవుండవవుదువా? తెలిసినాకబిగి చుం

మంచిదికాదు. నీవుసాత్వికుడవన్నమాటకుజేటువచ్చు. నీసౌశీల్యముపోల్లు. నీసౌలభ్యము లాభ్యమొందు. నీకన్నజిన్నవాడను నాఫల్యలాల కింపుము. నీసర్వజ్ఞత్వమునకుగొఱతరాదు. ఎవరైనసడిగినసే నెవ్వారిమొద్ద నేర్చికోలేదనిచెప్పి, నేనెఱుగ. నేడెప్పలేదని సాక్ష్యమిచ్చెదనులే. నినొ్కక్కటి వేడెద, నదియునీపనియొ చుమీ.

౪ గోవిందా! గోవులకు, బ్రాహ్మణులకు, వేదములకు, దేవతలకు బ్రభుడవు గాన గోవిందుడందురు. నీవులోకాచార్యుడవు. గీతాచార్యుడవు. ఆఱవరూపమునీదనియు చెప్పినావు. శిష్యుడు తనసర్వస్వముగురునికీయవలెగదా. ఈయుకమునుపె యంతయునీవే పుచ్చుకొంటివి. గురువేమియుబుచ్చుకోగూడదు. రెండుధర్మములు బాగుగనేజెసినావు. నినొ్కక్కటివేడెద, నదియు నీపనియెచుమీ.

౫ విష్ణూ, అంతట వ్యాపించియుందువు గాన నిన్ను విష్ణువందురు. అంతటనుంటివేమో. నాలోలేవు. ఉంటివేని నాకష్టములుజూడవా. ఎఱుగవా, తలపవా, నాతలపుదెలియదా, యడచియుడిచి వాడేయూరకుండుననుకొంటివా, యిదియరణ్యరోదనమా సముద్రఘోషమా, సిగ్గులేక నినుగొల్చుట బుద్ధితక్కువగాదా. అయిన నొక్కటివేడెద. అదియు నీపనియెచుమీ.

౬ మధుసూదనా, మధువనురాక్షసుజంపితివిగాన మధుసూదనుడందురు. అట్లె నాయరిషడ్వర్గమునుదుంపరాదా. నీజ్ఞానాదులైన ముఖ్యషడ్గుణములెందుకు. నీవుదాల్చెడు చక్రాద్యాయుధములు నీకలంకారములనుకొంటివేమొకాదు. నీనగలు నీభాగ్యము, నీబట్టలు, నీలోకము, నీకొఱకనుకొన్నావా, యబ్బయిాకాదు. భక్తులకొఱకు. అత్తవారింటజేరిక మ్మగదిని నెచ్చగలచ్చిని గాగిలించికొని పండుకొనవలెననుకొన్నావా. నిన్నాలాగుండనీయరు. గెంటివేయుదురు గెంటినను గదలవుసుమా. నినొ్కక్కటివేడెద అదియునీపనియేసుమీ.

౭ త్రివిక్రమా, కమలామనోహరా, మూడులోకములు మూడుపాదములాక్రమించుటంజేసి త్రివిక్రముడందురు. ఎన్నిక్రమములైనంగ్రమ

ముగానున్నవి. కాదనాయెడ మాంత్రిమంత్రిముగానున్నది. నిన్నొకటి వేడెద నదియు నీవనియెదుమి.

౮ వామనా కమలామనోహరా. బలిని మూడులోకములు అడుగుటకై వడుగు రూపము దాలిచిపోయితివి. కావున నిను వామనుడందురు. నాయెడను వామనుడవైతివి. అయిన నిన్నొకటి వేడెద నదియు నీవనియెదుమీ.

౯ శ్రీధరా కమలామనోహరా. శ్రీ యను లక్ష్మీదేవిని వక్షమున ధరించితివి కావున శ్రీధరుడందురు. ఇది నాయెడల విపరీతమయ్యె. భాగ్యదేవతయున్న గర్వమున భాగవతులజూడకుండుట బాగుగాదు. సంపదతిరముగాదు. ఆత్మసోహ మని చెప్పి పరమాత్మలో నైక్యమగుదు. కొందఱు ఆత్మనీసొమ్ము. నీసొమ్ము మాచికొని తీసికొని భద్రపరచుకొమ్మని యొకడు చెప్పవలెనా. నీచేసిన ప్రతిజ్ఞ బాలించికొమ్ము. నిన్నొకటి వేడెదనదియు నీవనియెదుమీ.

౧౦ హృషీకేశా, కమలామనోహరా. హృషీకములననింద్రియములు వానిలోగొంటివి కాన హృషీకేశుడందురు. ఏయింద్రియము గెలిచితివో కరణేంద్రియమున వాగింద్రియమున కోడితివి. ఆడినమాట జరుపవైతివి అయిన నిన్నొకటి వేడెద నదియు నీవనియెదుమీ.

౧౧ పద్మనాభా కమలామనోహరా. పద్మమన తామరపూవు అదిబొడ్డునగలదు, గావున పద్మనాభుడందురు. అట్టి బిరుదునుబట్టి కడలిపట్టినీవెట్టపట్టినది. పూవునకు దావిగలిగినట్టు నీకుదారగుణముగలిగెనేని యెంతశోభించును. లక్ష్మిపరువుగూడబోగొట్టినావు. మాకెక్కడనదొరికినావు. కమలనాభిత్వము మహాపురుషలక్షణము. అందువల్ల నేలక్ష్మీప్రాప్తి. గుణము కాపాడుకొనుటకష్టముగదా. నిన్నొకటి వేడెద నదియు నీవనియెదుమీ.

౧౨ దామోదరా. కమలామనోహరా. దామములన లోకములు వానినుదరమున గలవాడవు. దామమనద్రాడు. నీవు వ్రేపల్లెగొల్లలయిండ్లలో దూరి వెన్న దొంగిలి యల్లరిజేయగా నీతల్లి నీకడుపునకు రోలుగట్టినది. కావున దామోదరుడవైతివి. నిన్నేమి చేసినను బాగమున్నదా. తల్లి కొట్టిన ఇంటిలోని పాలు పెరుగు మీగడ వెన్న నేయి చాలక పొరుగిం

ష్ట రుచిమరగితివి. నీకడుపునింపించువారు గలరా. తిని పోతి. అందుచేత నే నిన్ను బిలువకున్నను బోదువు. తెలియునని గడపకు బసుపుబూయరు. కనుపడునని తోరణముగట్టరు. వినబడునని వాద్యముమోగింపరు. వాసనగొట్టునని పిండివంటజేయరు. తలుపువిగించికొని బొమ్మలపెండ్లివలె పెండ్లి జేసుకొనులోభులయింటికి దలుపుసందునుండిదూరియో పైనుండి దుమికియోవత్తువు. పోసినీవొక్కడవని యెంగిలిపండ్లో పట్టిరొట్టెయో, పిడికెడటుకులో పెట్టిన బోవునవికాదు. సుకుమారి లచ్చమ్మను రొమ్మెక్కించుకొనిపోదువు. నీవువచ్చితివని వాడు మెచ్చుకొనునా. మూతిముక్కు విఱుచుకొనును. ఏదోకొంత పెట్టి పోరణచును. నీకక్కర్తి గాని దానితో నీకడుపునిండునా. లక్ష్మికినపకీర్తి దేబుట్టినావు. నిన్నొక్కటి వేడెద నదియు నీపనియేచుమీ.

౧౩ సంకర్షణా. కమలామనోహరా. క్షీరసముద్రమునవ్యూహమందున్న మూర్తులలో నొకడవై జ్ఞానబలములను గుణములు రెండుగొని జగములలయము నొందింతువు. మఱియునీవు రోహిణీదేవిగర్భమున బలరాముడవై పుట్టినపుడు గర్భసంకర్షణమయ్యె. కావున నిన్ను సంకర్షణుడందురు. సంకర్షణత్వము సంకరమైనదిసుమీ. అందువలననే యాపేరు వేఱయి బలరామునికిజెల్లె, ఆబలరాముడు త్రాగుబోతయ్యె. ఆయనతమ్ముడవు నీవువెన్నదొంగవయితివి. సంబంధము చక్కగాగలిసినది. ఉచ్చనీచములులేని నిన్నుగొలిచిన ఫలములేదు గాని నిన్నొక్కటి వేడెద. అదియునీపనియేచుమీ.

౧౪ వాసుదేవ, కమలామనోహరా. ౧ జగములందు నీవునీయందు జగములుండుటను. ౨ భూతములందు నీవునీయందుభూతములుండుటను. ౩ వసుదేవునికుమారుడవగుటను. ౪ పాలవెల్లిలో బరవాసుదేవుడవునా బరగి, వ్యూహమందుముఖ్యుడవై లోకములసృష్టిస్థితిలయములొనరింపుచు జ్ఞానశక్తిబలైశ్వర్యవీర్యతేజములను నాఱుగుణములుగలిగి శ్రీభూనీళలుగొలువ శేషునిపై బవళించి యుండుటను నిన్ను వాసుదేవుడందురు. అంతటనుండి నేమీ నాతో లేవు కొంకు వొంటరిపాటునవైన నాకుడా

కీర్తిచేత, పోనీయుడవైనా, భగవంతుండను పేరు పాలించుకో నేనొక్కటి వేడెద నదియు నీపనియేచుమీ.

౧౪ ప్రద్యుమ్నా! కమలామనోహరా. ఐశ్వర్యవీర్యములను గుణములతో నుండి క్షీరాబ్ధియందుండి లోకంబుల సృజించుటం జేసి నిన్ను బ్రద్యుమ్నుడందురు. అందఱ నొక్కలాగు పుట్టించి నన్నిట్లు పుట్టించితివా. నీయైశ్వర్యవీర్యగుణములు రెండు నాయొక్కనియెడనే వినియోగించితివో. నేనొక్కటి వేడెద. అదియు నీపనియేసుమీ.

౧౫ అనిరుద్ధా! కమలామనోహరా. పాలసంద్రింబందుండి తేజశ్శక్తులుదాల్చి సమస్తలోకముల బాలింతువట. కాన ననిరుద్ధుడందురు. అందఱనొక్కరీతిని నేలలేవా. నీకేమయిన గష్టమా. నష్టమా. నన్నిట్లుపాలింప నీకిష్టమా. స్పష్టముగాజెప్వు. నిన్నొక్కటి వేడెదనదియు నీపనియేచుమీ.

౧౬ పురుషోత్తమ! కమలామనోహరా. పురుషులలోనుత్తముడవట. పురుషోత్తముడందురట. ఇంకను బ్రహ్మరుద్రాదులుత్తములున్నారు. బిరుదును ఉరువుగా సంపాదింపనచ్చునుగాని యదినిల్పుకొనుట నీబోంట్లకు గాదు. ఉత్తమలక్షణములలో నేమాత్రము కొరతయైననది చెల్లదు. నీకీర్తికి గళంకము రానీకు నిన్నొక్కటి వేడెదనదియు నీపనియేచుమీ.

౧౭ అధోక్షజ! కమలామనోహరా. ఇంద్రియముల గెలుచుటచేన ధోక్షజుడందురు. నీకింద్రియజయ మెక్కడిది. శ్రీలోలుడవు. కపటుడవు. అసత్యవాదివి. రంజింపజేయుటచే రాముడందురట. నిన్ను దశరథుడు రామా యని పిల్చువాడట. నిన్నొక్కటికోరెద నదియు నీపనియేచుమీ.

౧౮ నారసింహ! కమలామనోహరా. నరరూపును సింహరూపు ధరించుటచే నరసింహుడందురు. ఆరూపమేల ధరించితివో యూపనియు పుడదీరననుకో. ఆనామమున్నంతవఱకు, ఆపనియుండును. భక్తుల ప్రతిబంధకము దీర్పవలయు. నిన్ను నీవాళ్లు రామభద్రా యని పిల్తురట. నిన్నొక్కటి వేడెద. అదియు నీపనియేచుమీ.

౧౯ అచ్యుతా! కమలామనోహరా. [illegible]

వట. అయియుండును. కాదు. భక్తులనుజాఱవిడుచువట. అందునబట్టి యచ్యుతుడవట. తోంటిభక్తులమాట నేనెఱుగ. నన్నిపుడు విడిచితి. నీ కోబిరుదేల. చక్కగయోచించుకొమ్ము. చంద్రునివలె జనులమనస్సున కు ముదముగలిగింతువట. అయోధ్యానగరజనులు నిన్ను రామచంద్రు డందురట. నాకుసూర్యునివలె నున్నావు. నిన్నొకటివేడెద అదియునీవని యొచుమిమ్ము.

౨౧ జనార్దనా! కమలామనోహరా. జనుల సుఖంపజేయుదువట. జనార్దనుడవట. జనులబీడింతువు. జనార్దనుడవు. ఇదినిజము. నేనుసాక్షి ని. పరిత్యక్తానుభవమె. వేదశాస్త్రములందు చెప్పబడిన నిర్వచనముతా ర్కాణమైనది. నినుమునిజనులు జ్ఞానస్వరూపుడవని వేధయందురు. ని న్నొక్కటికోరెద అదియునీవనియెచుమిమ్ము.

౨౨ ఉపేంద్రా! కమలామనోహరా. బలిని వామనమూర్తివై యాచించి మోసపుచ్చి మాల్లోకము దేవతులకిచ్చితివి. ఆయుపకారస్మృ తిచేతను, భాగముపెట్టుమని యడుగుదువు నీవనుభయముచేతను. నీకు పేంద్రుడనిపేరుబెట్టి సింగారించి కూర్చుండబెట్టి దేవతలు పూజింపుచు న్నారు. ఒకరినిచెఱిపితెచ్చి నాకుగట్టిపెట్టనక్కఱలేదు. నాకోరినదిచేసె దవా. దేవతలవలె నింద్రుని క్రిందివాడవనిచెప్పను. అందఱకుందలకట్టం థు. లాభముగలుగును. ఆలోచించుకొమ్ము. రఘువంశమున జనించిన వారిలో నీవంటిప్రయోజకుడు లేడట. నిన్నుమంత్రులు రఘునాథుడందు రట. అనాథులకు నాథుడవైనావు. నిన్నొక్కటివేడెద అదియు నీవని యెచుమిమ్మా.

౨౩ హరీ. కమలామనోహరా. భక్తులదుఃఖములుపాపములుహరిం చుటచే హరియందురు. హరీయనగానే పాపములన్నియు బోవునట్లయిన నాపాపమూలాగేయున్నదేమి. నీనామమునకు సత్తు లేదా. నీకుచేతకాదా. నిన్నుగానాడకున్నను, నీపేరుదోరికితేచాలునందురు. నీవునీనామమునమా నమహిమయేగలిగియున్నారు. అయిశ్వర్యమైన లేదాయె. నీకన్నినునా ధునుసట. [illegible]

యున్నది. ఇపుడాలాగామాట లేదు. గాదా. నీవునాకొకటివేడెదననదియు నీవని యెంచుమీ.

—౨౪ శ్రీకృష్ణా! కమలామనోహరా! నల్లనివర్ణముగలవాడవు. ౨ భక్తులపాపము బోగొట్టువాడవు. ౩ సృష్టిస్థితిలయములొనర్చువాడవు. నిను గృష్ణుడందురు. పాపముసల్పు. ఒరులపాపముపోగొట్టి నలుపుదెచ్చుకొంటివా. నాపాపముపోగొట్టుము. పుణ్యముగలుగును. తెల్లనవుదువు. హృదయము రాయిచేసికొని. చోరత్వజారత్వములుచేయకు. మిథిలాపురజనులు నిన్ను సీతమ్మమగడందురు. విదర్భాపురమున కెప్పుడుపోకుమీ. నిన్నొక్కటివేడెద, అదియునీవనియెంచుమీ.

శ్రీకృ—భక్తుడా యేల విదర్భకేగకుమంటివి.

భ—నిన్నక్కడిజనులు కృష్ణుడనగానే కృష్ణుడో గిష్ణుడో మేమెఱుగమందురు. రుక్మిణి మగడందురు. అపుడు అమ్మలక్కలుపోగై యుబ్బ నల్లపిల్లాడే, గొల్లాడే, వెన్నదొంగయే, త్రాగుబోతుతమ్ముడే, యెక్కడదొరికినాడే, యింతసొగసైనమగడు బంగారమువంటిపిల్లకు రేకువేసికొనిపుట్టినాడే పుణ్యముమంచిదే. అదృష్టముబాగున్నదే. లక్ష్మీకటాక్షము గలిగినదే యని నినుదూయబట్టుకొందురు. నీకోసమే చెప్పినాను.

—౨౫ శ్రీరామా! కమలామనోహరా. ౧. యోగులు నీహృదయమునరమింతురు. ౨ యోగులహృదయమున నీవురమింతువు. ౩ రమ యన లక్ష్మి, దానినెడబాయకుందువు. ౪ రమములన లక్ష్మీస్థానములు అందువిడువకుందువు. కావున నిన్ను రాముడందురు. రెండుమారులు బాణమేయను. రెండువిధములమాటలాడనని చెప్పినావు గాని, కృష్ణుడబద్ధాలకోరు. రాముడుసత్యవాదియని చెప్పికొందురు. రామునిలోను కృష్ణునిలోను నాకుభేదముగనుపింపలేదు. కమల యన లక్ష్మి దానికిగలమనస్సు హరించినావు గావున గమలామనోహరుడవయితివి. నీయిష్టమువచ్చినట్లుచేయుము అందఱిమనస్సుహరింపుము నిన్నొక్కటివేడెదనదియు నీవనియెంచుమీ.

శ్రీకృ—భక్తుడా!

గుకాలమనగునది నైమిత్తికము. ఇదియే బ్రహ్మకునాయుఃకాలమగునపు డద్దైనందినము. బ్రహ్మతో సమస్తప్రపంచము ప్రకృతియందు జేరుట ప్రాకృతికము. ప్రతిదినము మోక్షముజెందినది. ఆత్యంతికము. అనిప్రళయము నాల్గువిధములు. సృజనయు, ప్రతిదినమున నడుచుచుండును. సృజన వేఱువిధంబులనుగలదు. నిత్యసృజనలయములు ఆయా కర్మముననుసరించిజరిగినవి. ఆత్యంతికలయము కర్మక్షయముకాగానైనది. సృజనప్రళయములు గొలుసువలె సంబంధముగలిగియుండును. లయముయొక్క రీతిని బట్టిసృజనక్రమముండును. ఇది నియమమునుబట్టి జరుగునుగాన కర్మకార్యముగాదు. నీప్రశ్నమునకొకయుత్తరము చెప్పబడెను. ఇక కర్మను గూర్చి. ప్రపంచమనాది. కర్మమనాది.

భ—అనాదియనగా నర్థమేమి.

శ్రీకృ కారణము లేదనిగాని మొదలు లేదనికాని చెప్పవచ్చును.

భ—లేకున్న గర్మమెట్లుగలుగును. కావున రెండునుండును.

శ్రీకృ,—ప్రపంచము ప్రవాహమువలె నిత్యమని పైనజెప్పబడెను- బండినడుచుచుండువపుడు చక్రముగదులుచుండును. అట్టిచక్రముయొక్క- యాకులలో మొదటిదేదో తెలియదు. కాన ప్రపంచమునకు మొదలు తెలియదు. మొదలు తెలియనిచో గారణమెట్లు తెలియును. అట్లైకర్మను ను మొదలు తెలియదు.

భ—కర్మమననేమి?

శ్రీకృ—పుణ్యపాపరూపకార్యములు, జీవుడొనర్చును.

భ—జీవుడు స్వతంత్రుడా.

శ్రీకృ—దీనికినుత్తరము విస్తారముగలదు ముందు చెప్పెదను.

భ—తరువాయిచెప్పుము.

శ్రీకృ—కూర్మావతారమెత్తినాను. మందరగిరిమోచినాను. క్షీరసముద్రము మథించినాను.

భ—ఎందుకు? శ్రీ. లక్ష్మిపుట్టుటకు. అమృతము మొదలయినవికలుగుటకు. భ—ఎవరినుద్ధరించినావు. కష్టపడి రాయిమోచినావు. వారలు

చాపే సముద్రము దొచ్చినావు. భార్యనోకినది. శ్రీ—న్యాయమైనసొమ్ము నష్టేటబడినదుపోదు.

భ- ఏమిటది? శ్రీ. లక్ష్మి. భ. ఆసంగతిపైన జెప్పెదను, నీసంగతిజెప్పు.

శ్రీకృ—వరాహావతారమెత్తినాను. హిరణ్యాక్షుడుభూమినిచాపవలె జుట్టి సముద్రములోనుంచినాడు. వానినిజంపి భూమినుద్ధరించినాను.

భ—భూమి సముద్రములో బురదలోమునిగియున్నది. నీవుపందివై బురదపూసికొని యిల్లాలికిదగ్గవేషమువేసి నీతెల్లనికొమ్ముపైని నల్లని కస్తూరిరేఖవలె భూమినిదాల్చి తెచ్చికొన్నావు. నీగొప్పతనము శ్రమము వినువారెవరు నీకుగొడుకుగలుగుగాక.

శ్రీ. నరసింహరూపము ధరించి స్తంభమునుండిబయల్పడిహిరణ్యకశిపుంజంపిప్రహ్లాదుంగాపాడినాను.

భ—అవునట! జీతముబత్తెము దిను సేవకుడైనను బిల్చినపుడు ఇది గోయనిసిద్ధమైయుండడు ఎపుడెక్కడబిలుచునో యని చరాచరప్రపంచమందంతటను నరసింహమూర్తివై యుంటివట.

శ్రీకృ—ప్రహ్లాదుని రహస్యమున రక్షించుటకై గరుడినెక్కి తొందరగా బోవుచుంటిని. గరుడుడలసిసొలసి నడవలేడయ్యె. ఒకచేతితో నతనికమృతము దినిపించుచుంటి. రెండవచేతితో నూడినకుచ్చెలబట్టికొంటి. అట్లుండిపోయి సింహాచలముమీద త్వరతో నుఱికితిని. కాళ్ళుభూమిలో దిగబడ్డవి. రాక్షసుడునన్నాయుధముతో జట్టపై గొట్టినాడు. ప్రహ్లాదునికై యిట్టిపాట్లుపడితిని.

భ—నీకేలయింతకష్టమువచ్చు: చెయ్యిగాలినమీదట నాకులేల. మేడలలో కేడెలగూడిక్రీడలాడక దాసులమొఱవినరాదా. నీగుణముమంచిదిగాదు. ప్రహ్లాదుడు నీకంతభక్తుడా. రహస్యరక్షణమేల. తక్కినభక్తులు పీడింతురని వంచన జేసినావు కాని, "చెఱపకురా చెడేదవు" అన్నట్లు ఫలమునీకు సిద్ధించినది_ కాళ్ళుభూమిలోగూరుక్కొని పోయినవి_ భక్తులబోవ్రిపగడలలేవు_ ఇంకొకటి. కటిపై దెబ్బతగిలినదా_ దానికేమం [illegible]

శ్రీకృ—అదితి కశ్యపులకు జనించివామనుడనై బ్రహ్మచారినై బలిచక్రవర్తిదగ్గఱకుబోయి మూడడుగులు పుడమినడిగి స్థూలరూపము దాల్చి త్రివిక్రముడనై మూడులోకములు తీసికొని యింద్రునకిచ్చితిని.

భ—ఎంతగొప్పపనిచేసినావు. దేవతలుమిత్రులయినారు. నూఱశ్వమేధములు, దానములు, ధర్మములుచేసి మహాదాతయని ప్రసిద్ధిగాంచిన నీభక్తుడగు బలిశత్రువయినాడు నీమోహమునన్నుయందము, కన్నులసిరి, ఒంటినిగనిగ, వంకాయతోడిమివంటి నిగముఖి, పుట్టగోచి, దర్భత్రాసు, మెడతోలు, తెల్లనిజన్నిదము, జారీచెంబు మోవుతాటాకుగొడుగుగలిగి చిన్నచేతులు చాచినీవువేడుటకు నీవాడుమాటలకు మోసపోయి, మూడడుగులుగా దంకనుగోరుమన్న ఒంటివాడను. నాకింతే చాలును. ఇదినాపాలికి మూడులోకములులిచ్చుట యనగా నామాటకు బలినమ్మెను. ఇంకను నిన్ను బలవంతపెట్టనేని యామాత్రము గోనవేమో యని భయపడి నీవు కోరినట్లు యిచ్చెను. అందుకు దగిన ఫలము వెంటనేవచ్చెను. పాత్రునికిచ్చినదానమువ్యర్థముగాదు. పుణ్యమెదురగును. పిచ్చపడిమాపి పెద్దపడినిగొలిచికొన్నావు. మొదటనీచిన్నయడుగులకు జాలదో యని యనుమానించితివి. నీవెంతమాయజేసినను, మాయ మాయయే యగును. నీమాయబయల్పడగానే నీరూపమును బయల్పడెను. నీమాయయెంతయున్నదో రూపమంతయుండెను. అయినది అబ్బాయిపస. అయినను గొంతమేలేచేసినావు. సాత్వికమాయగాక తామసరాజసమాయలైన నాలుగైదడుగులన్నను నిన్నుగాదనువారెవరు. ఇంత మాయలమారి నిన్ను నమ్మరాదని యిల్లిల్లు తిరిగి ప్రతినరునకుజెప్పినను పాపముగలదా. బలిసొమ్ముదింటివో వానిఋణానుబడి యుగాలకొలదినివానివాకిట గావలియుంటివో. తక్కినభక్తుల యప్పులెప్పుడుదీర్తువు. నీకీఋణబాధ యెప్పుడునుదీఱదు.

శ్రీకృ—బలిచక్రవర్తి తపముజేసి వరములుగొని నూఱుయజ్ఞములుచేసి యింద్రుని జయించి స్వర్గరాజ్యముగయికొనెను. తద్వాతి దాతయై భక్తుడై ధర్మప్రవర్తకుడయినాడు. [illegible]

ను. రాజులనిరువదొక్కమారులు వెతకివెతకిచంపినాను.

భ—ఇదియు మహాకార్యమే. నీవుబ్రాహ్మణ జన్మమెత్త లేదా. కోపముగలవాడు బ్రాహ్మణుడా, దీర్ఘద్వేషముగలవాడికంటె చండాలుండుత్తముండు. డాగినవానిని జంపినవాడు వీరుడా, క్షత్రియుడా, యుద్ధనీతి దెలిసినవాడా, కావున నీవు క్షత్రియకులమందును జేరవైతివి. శరణాగతులను రక్షించెదనని విడిచినవానికి యుద్ధములో వెన్నిచ్చినవానిని జంపుట యధర్మముగాదోచదు. నీకేకులమును లేదయ్యె. ఓరిమిమంచిదని చెప్పితివి. అత్తకోడలికి బుద్ధిచెప్పినట్లున్నది.

శ్రీకృ—శ్రీరామావతారమెత్తినాను. సముద్రమునకు సేతువుగట్టించితిని. రావణాదిదుష్టరాక్షసుల మర్దించినాను. సీతనులంకనుండి చెఱవిడిపించి తెచ్చినాను.

భ—సుగ్రీవుని శరణుజొచ్చితివి. ఓసుగ్రీవుడా నేనుదలచుకొంటినా సమస్తలోకములు తలక్రిందులుచేయగలను. అన్ని చరాచరముల నొకరియేలయుమొనర్పగలను. అని గొప్పచెప్పికొంటివి. నమ్మకముచిక్కుటకై యుండిన రాక్షసశరీరము బాదాంగుష్ఠమ్మున జిమ్మితివి. ఒకసాయకమున నేడుసాలములగూలిచితివి. ఇంతవీర్యవంతుడవు కాంతనుదొంగల పాలుచేసితివి. శరణుబొందినవారిపాట్లు దెలిసికొంటివి. శరణార్థుల రక్షింపవైతివి. అయిననీతప్పుగాదు. ఒకనిశరణుజొచ్చినవానిని శరణందుట నాదేతప్పు.

శ్రీకృ—నీకు నేజేసిన యుపకారములేదు. నను నిందించుట నీకుమేలుగాదు. వినుము బలరాముడనై పుట్టిప్రలంబాసురుంజంపితిని. యమునలో హాస్తినాపురము ద్రోచితిని. సూతునిబ్రతికించితిని.

భ—గొప్పవిద్యయే చూపినావు. సూతుని శూద్రుడనియే తలచితివి కాని యతని విద్యామహిమ నాలోచించలేదు. నీవువెళ్ళినపుడు పీట దిగలేదని ముంగోపివై నీకింతపాగర్వాయని తలనరికితివి. మేముబ్రాహ్మణ నమిచ్చి పూజింపుచున్నాము. నీకుబ్రహ్మహత్య వచ్చినది. తీర్థయాత్ర చేగానిపునీతుడవునావని మునులు చెప్పినారు. అపుడు తమాతపాపడి ప్రా

ణమిచ్చెద. ఆయువిచ్చెద. తేజమిచ్చెద. బలమిచ్చెద. ఇంకేమివలసిన నిచ్చెదనంటివి. మూరెడుపరుగెత్తి బారెడుకుప్పింగన్నేలు. అంతదొంగవరమే లకలిగె. నీకునిద్దానములేదు. త్రాగుబోతునకు ధర్మముతెలియునా. మతి యుండునా.

శ్రీకృ—బుద్ధావతారమెత్తి త్రిపురాసురుభార్యల పతివ్రతాత్వమహాత్వము చెఱిచి శివునిచే పాషండమతబోధచేయించి పురుషులను మోసపుచ్చి గెలిపించి యింద్రునికి దేవతలకు విరోధులులేకుండజేసి యింద్రునికి రాజ్యమిచ్చితిని,

భ—మోసముచేసితినని నీవేచెప్పుచున్నావు. ఉన్నమాటయన్న నులుకెక్కువగదా. మాయలేదేని నీయాటసాగదు. నీవేవేషము వేసిననేమి పాపము నిర్మలుడయిన స్థాణుని మాయజేసి సన్యాసివేసము వేయించి పాషండశాస్త్రముగల్పించి యదిబోధించుమని చెప్పితివి. సదాచారులయి శుచులయి ధర్మప్రవర్తకులయి యున్న త్రిపురాసురుల మోసము చేయుట దోసమని శివుడనడె. రామమంత్రము జపింపుమంటివి. మీయిద్దఱితోనైనదా. స్వయంభువులాగుననున్న బ్రహ్మనుగూడ జేర్చుకొంటివి. పంచభూతములు, సూర్యచంద్రులిందఱుగూడకున్నం ద్రిపురాసురులగెల్వ లేరయితిరి. నీవొకడవుగాక యెందఱజెఱిపితివి.

శ్రీకృ—నీకుగొప్పసందేహమే కలిగినది. వినుము. బలియు, త్రిపురాసురులు బలవంతులైనను దమకుగలదానినితో దృప్తినొందకయుం[illegible]ని సొమ్ముగు స్వర్గరాజ్యము నన్యాయముగా దీసికొన్నారు. పరాపకారము చేసినారు. ఒరులసొమ్మున న్యాయముగ దీసికొన్నారు. అధర్మప్రవర్తకులనధర్మవృత్తిని గెల్చుట ధర్మంబె. వేటకాడు పొంచియుండి ఈహామృగముంబెట్టి వేటాడును కటికివాడు పసులను, మేకలనుగోయును. అదివారికి ధర్మములు. పాము, తేలు, విషజంతువులు. రాక్షసులుకామాగ్రహప్రధానులు. సామదానములకొదబడరు. పరులవిత్తము హరించినపిమ్మట శుచులుగా ధర్మప్రవర్తకులయి యున్నారు. కావున మోసమున గెల్చుటమేలు. గొప్పకార్యము గనుక త్రిమూర్తులు కలిసినారు. అన్యాయా

జయాత్మముగాన రాక్షసులకు దక్కనయ్యె. ఇందుది త్రిపురాసురులవర్తనకం టె బలిచక్రవర్తి నృత్తి మంచిదిగాన గాపాడబడెను. ఇట్లు నేనువుపుట నమయోచితము.

కల్క్యవతారమెత్తెదను. కలియుగాంతమునందు ధా మ్రిసర్ణనదీతీరమున శంబలాపురమున విష్ణుయశుండను విప్రునికి కుమా రుడనై పుట్టిన, తురుష్కయవనాదిమ్లేచ్ఛులను దుష్టులగు రాజులను, దు ర్మార్గవర్తనులను జెగజూచి భూభారమువారించి ధర్మమునిలిపెద.

భ—మాటలుకోటలుదాటును కాళ్ళుగడపలుదాటవు. ఇదివరకె త్తిన యవతారములలో నెంతచేసితివో ముందునంతె చేయుదువు. నీశ క్తినేనెఱుగనా. అవతారచర్యలైనవా.

శ్రీకృ—అయినవి నాచర్యలు మూఢుడవైన నీకుచెప్పుటకంటె నిం కొకభక్తునికిజెప్పితినేని యెంతసంతసించును. పుణ్యముగలుగును. నాశ్రి మవృథకాకపోవును.

భ- సరే నీగుణములేవోయంటివి. చెప్పెదవా, యలసటదీర్చికొందువా.

శ్రీకృ—కొంతసేపు నీవర్ణనవిందును. చెప్పు. స్త్రీలోలుడనని, జారుడ వని, చోరుడనని, కఠినుడవని, యింకేమేమో ననుబాగడితివి. ఒకటొక టి చెప్పుము.

భ—నీకునేనన్నమాటలవలననేయులు?కెక్కువైనది. కోపమూపలేకుం టివి. నాపల్కులన్ని యాలించుటకెట్టులోపెదవు. ఉగ్రనరసింహుడవగు దువేమొ.పరశురాముడవగుదువేమొ.బలరాముడవగుదువేమొయనంగోరి తివి కావున జెప్పెద. వ్రేపల్లెలో గొల్ల యిండ్లయిదులక్షలుగలవు. నీ యింటగలపాలు, పెరుగు మీగడ, వెన్న, నెయ్యిచాలవయ్యె. ముద్దుచే బెద్దలు, చెలిమిచేజన్నలు మోహమునగోపికలు, పెట్టినదిచాలక చౌ ర్యమునకు మరగితెచ్చుకొనితింటివి- కుఱ్ఱవాడవు నీకతగినదా, మఱచతిని నీకడుపులోనన్ని యాత్మలున్నవి శ్రోత్రియాపములగుచానిపేడిచే జీర్ణమై నదికాబోలు- దొంగకుదొరికినదేలాభమని తిన్నావు- అన్యాయార్జిత ముకదనా? దానగుణమూరకపోదు- చిన్ననాటనుండి మలవాటయిన

దొంగతనము పెద్దనాటికి బలిసినది-

శ్రీకృ—ఏమిటది. భ. భక్తుల మనస్సు దొంగిలుట.

భ—ఒక చెడుగుణమనేకదురభ్యాసములలోనికి దింపును- దొంగతనమువలన జారత్వముగలిగినది- స్త్రీలోలుడవని ప్రసిద్ధినొందితి- మనస్సుకఠినమైనదా- ఒళ్ళుగట్టిపాటినదా, లేదేని యేడేండ్లబాలుడవెట్లు చిటికెనవ్రేలిమీద గోవర్ధనగిరినెత్తితివి- పాపాసముమంచిదికాదుగదా- గొల్లలతోజేరి పసులగాచితివా, యందునకుగాదందువేమొరాముడవై చేసిన నేరము బయల్పడునని రూపముమార్చి పేరుమార్చి గొల్లవేసమువేసి గొల్లపల్లెలో డాగినను నాకునుదొరకదొ,

గీ. వెన్నదొంగయన్న బిరుదునీకబ్బెను, దిన్న వెన్నగుణము దేహమందు
నల్లదనముదళుకు నల్లనయ్యెనడుగు నందునిల్చినదెదనల్లరాయి.

నానాటికి నీమనస్సు చట్టివలె గట్టిపాటినదిగదా, పైగాదొంగతనమువల నబద్ధమాడుట గూడబలమైనది-

శ్రీకృ—ఏమిటా యబద్ధము- భ. శరణుజొచ్చినవాని నుపేక్షించుట-

శ్రీకృ—దీనికిముందు జవాబుజెప్పెదను- కానీ-

భ—స్త్రీలోలత్వము చెప్పెదనువిను- స్త్రీలుకట్టి విడిచిపెట్టినబట్టలు తీసినావు-

శ్రీకృ—ఎపుడు- భ- గోపికలు నోము నోముచు ధనుర్మాసమునను దయమునకు బూర్వమున యమునలో మునుగుచున్నపుడు వలువలవదిలి యొడ్డునబెట్టిరి- యమునలో దిగిరి- అదినీవెఱిగి చల్లగజేరిమెల్లగవాటి వలువలు ముచ్చిలి గున్నపొన్ననెక్కి- బట్టలుదానిపైనిబెట్టి కూర్చుంటివి- గోపికలు నీరాడి చలికోపలేక వణకుచు గట్టునకురాగా నారచీరలు గానరాక వెదకుచుండిరి- ఇదెయ్యదనని బుఱ్ఱున శంఖమూదితివి- వారునలుదెసలచూచి చెట్టుపైనున్న నిన్నుగని సిగ్గుతోవేగము యమునలోనికి బరుగెత్తిరి- చలికాగలేక వలువలిమ్మన్న మీరెందుకునోచుట- వివస్త్రలయి నోమినఫలముగలదా యని వారికి మనమున ననుమానము వయించితివి- చెట్టుకగ్గ అసురా [illegible] చేతు లెత్తి మొ)క్కి- [illegible]

ప్పితివి. పాండ్యదేశమున బుత్తూరను విష్ణుచిత్తుని తులసీవనమందు గోదాదేవి జనించినది ఊహగలిగినదిమొదలు తండ్రితో నేర్చిపూలతో మాలలు, బంతులు, నగలుచిత్రవిచిత్రముగా గట్టుచు దానుదాల్చుచు మరలదీసి సజ్జలో బెట్టుచునుండెను_ అవియే తండ్రి వటపత్రశాయికిచ్చుచుండెను- ఇట్లు కొన్నాళ్ళుజరుగ నొకనాడా గోదమాలికదాల్చి సజ్జలో బెట్టుచుండగా దండ్రిచూచి యమ్మా యెట్టిపనిచేసినావు- స్వామికపచారముచేసినావు- ఇకనెప్పుడిట్లు చేయకుమని యాపూలమాల బాఱవేసి వట్టిచేతులతో వటపత్రశాయియొద్దకేగి నిలుచుండె. వటపత్రశాయి విష్ణుచిత్తాచార్యా నీవ యేల యట్లుంటివి. పూవులేవియని యడిగె. జరిగినసంగతినతడు చెప్పె. ఎంతపనిచేసినావు. నీకూతురుముడిచివిడిచినవి తొంటికంటె వాసనగలవై భోగ్యమైయున్నవి. నిత్యమట్టివే తెమ్మనియె. ఆమాటలు విని విష్ణుచిత్తుడాదేవి లక్ష్మియే నాభాగ్యమని భగవదాజ్ఞచొప్పునజేయుచుండెను. కొన్నాళ్ళకాకన్నె యెలజవ్వని పెండ్లియీడుదయ్యె. అప్పుడు తండ్రి యాయూరనున్న వటపత్రశాయికీదలచినగాదని మేదినిమీదనున్న నూటయెనిమిది తిరుపతులలోని విష్ణుమూర్తులగుణాదులువిని ముసలివానిసిరంగనివరించెను. అదివఱకూటలూరుచున్న పుత్తూరువటపత్రశాయిపని సున్నచుట్టినది. అయినను. వరహీనముకన్నను గులహీనముమేలుగాదా. ∴

శ్రీకృ—అదేమిటి?

భ—ఏమిటమ్మా! వటపత్రశాయి కిచ్చెదరట గోదమ్మను పిల్లాడట. ఇంకను కాలివేళ్ళుచేతితో బట్టుకొని నోటబెట్టుకొని జూకుచుండునట. ఆకుఱ్ఱవానికి దసంతకొడుకట. వానికంటెబెద్ద పెండ్లామట. ఎందుకమ్మా యీడువచ్చిన యీగోదమ్మను గట్టిపెట్టుట యనిలోకులు వాకొందురు. పారమార్థికమాలోచింపరు. ఒకడేదానిజూచితే తక్కినవారు నక్కి పోదురు. పుత్తూరి వటపత్రశాయికిచ్చెదనని తండ్రితలచె క్షీరాబ్ధివటపత్రశాయింగూర్చి జనులాడుకొనిరి. తుదకాయిల్లాలు కృష్ణునినిన్నగూడె. ఆసహాయశ్రీనమ్మరాదు. ఒకనితో మాట్లాడును ఇంకొకని జూచిన

వ్వను. వేఱొకనిరమ్మని చెప్పును. ఒకనికి గవుగిలియిచ్చును. మఱియొక నితో సంగమమొనర్చును. గుణవతులుండుట కష్టము. నీవు గోదాదేవి తాను ధరించిన పువ్వులిచ్చినది కావున. ఆముక్తమాల్యదయను పేరు దాల్చెను.

శ్రీకృ—స్త్రీలనందఱను సామాన్యముగా నిందింపరాదు. పతివ్రత లుందురు వినుము. తొల్లి కౌశికుండను నొక్కవిప్రుఁడుగలఁడు. అతఁడు ధర్మ తపస్వియును. అధ్యయనాసక్తుడునై శ్రోత్రియాగ్రహారమునను ండె. ఒక నాఁడు గ్రామసమీపమున నొకచెట్టుమొదట గూర్చుండి వేదముగుణి యింపుచుండె. ఆసమయమున వృక్షశాఖాగ్రమునసున్న యొక్కకొక్క రయతనిపై రెట్టవైచె. అదిచూచి బ్రాహ్మణుడలిగి యాకొక్కరను గ నుగొనియె. గ్రక్కున కొక్కరచేతనము దొరగిధరపైబడి మరణంబం దె. దానింజూచి వాఁడు వాడకటా నేనేమిసేయుదు. నాయెదదయలేనిదా యె. నిష్కారణము పక్షిమృతమయ్యె. నాస్వాంతముశాంతిలేనిదయ్యెనని చింతించి మధ్యాహ్నంబగుడుస్నానమొనరించి గ్రామములోని శ్రోత్రి యగృహముల భిక్షకుదిరుగుచుండె. అట్లు తిరుగుచు నొక్కపుణ్యానివా సము వాకిటనిలిచి "భిక్షాందేహి" యనియె. ఆమాటవిని యాయింటి సతి భిక్షపెట్టుటకు పాత్రశోధపచేయుచుండెను. ఇంతలోనాయమమగ డాకలిగొని మిగులనలసివచ్చెను. అతనినాయతివ యుచితరీతిని నర్ఘ్య పాద్యాదులిచ్చి పూజించి షడ్రసోపేతమగు నన్నముబెట్టెను. పిమ్మట మృదుశయ్యాంబవలింపంజేసి పదంబులొత్తుచు భర్తనునిద్రబుచ్చుచుండ భిక్షార్థియై వాకిటనిలుచున్న బ్రాహ్మణుని మాటజ్ఞప్తికివచ్చెను. వె చ్చెరభిక్షముదెచ్చి యుచ్చెలిపుచ్చుకొమ్మన్నంగోపఘూర్ణితలోచనుడ యి వాడాపుణ్యాంగనకిట్లనియె. ఓసీదుష్టురాలా నీకింతగర్వమా. నేవ చ్చి యెంతసేపయినది. లేదనిచెప్పియుంటివేని యింకొకయింటికిబోదునే. నీవుక్రొవ్వి నన్నిచటనిలువబెట్టితే నిష్కారణ మిట్లుచేసితివననాసాధ్వి యిట్లనియె.

అయ్యా! బ్రాహ్మణోత్తమా. నేనుగర్వమున నిట్లుచేసిన దానగా

ను. నీకుభిక్షమిడుటకు యత్నపడుచుండగా నాదేవుండు వెంకటగునాకలి
చే పీడితుండయి వచ్చె. అతనిబరిచర్యసేయుచు నిన్నుమరచితి. కోపింప
కుము. భిక్షనుగైకొనుమని యనేకవిధముల బలుకుచున్న పతివ్రతార
త్నమునకు గౌశికుఁడిట్లనె. ఇంతిసీ కాంతుండింతయెక్కుడయ్యె. సకలలో
కముల స్పజించ జెంపముంప నిపుణులగు పుడమివేల్పులల్పులా. వారిం
ద్రాదిదిక్పాలకులయినను భయభక్తులతో గొలుతురు. మహాత్ములగు
బ్రాహ్మణులకోపాగ్నిచే లోకములు భస్మమగును. అట్టినన్ను నాశక్తి
నెఱుగక యవమానించితివి. నిన్నేమనవచ్చునని పలుకుచున్నయా బ్రా
హ్మణుని వచనములకు నవ్వుచు నప్పతివ్రతయిట్లనె.

అయ్యా! ద్విజపుంగవా, బ్రాహ్మణులు దేవసములు. వారలమహా
త్మ్యమేనెఱుంగుదు. తొల్లియొకవిప్రుండు సముద్రపునీరు పానార్హము
గాకుండ శపించె. ఒకముని దండకారణ్యము దగ్ధముగా శపించె. వేరొకఁడు వా
తాపియను దైత్యునిదిని జీర్ణించుకొనియె. బ్రహ్మాదులయిన బ్రాహ్మ
ణులలో భృగువులగువారి మాహాత్మ్యము నేనెఱుంగుదు. కోపవిగోని
తలగోకికొనుటకే సంతవెజ్జదానగాను. నాతెఱంగెఱింగించెదవినుము.
నాకుబతియె పరమదైవము. నేనుగరణత్రయమునను వరునకుహితముచే
యుదును. నీవుక్రోధనుఁడవగుటదెలిసె. నీయుల్క చేనొక్కకొక్కరమిత్తి
కిజిక్క. పాతివ్రత్యమహిమనదియెఱిగితి. కోపంబునొందుట యుచితము
గాదు. అనిమఱియు నిట్లనె. అయ్యా, యంతఃకరణమునసంతతము క్రో
ధమోహములను నిరువురుపగవారు నెలకొనుచుందురు. వారినణగింపకు
న్నబ్రాహ్మణగౌరవమెట్లునిలుచు. సత్యముపలుకువాఁడును, హింసాదూ
రుఁడును, గురుజనములకు హితముసేయువాఁడును, ఇంద్రియములగెలిచిన
వాఁడును, సకలభూతములదనవలె జూచువాఁడును, ధర్మమెఱిగిసంచరించు
వాఁడును, కామక్రోధములనణచినవాఁడును, షట్కర్మప్రవర్తకుఁడునున
గుబ్రాహ్మణుని దేవతలునయితము సత్కృతిజేయుదురు. బ్రాహ్మణు
డగువానికి నార్జవాధ్యయనశమంబులు పరమధనంబులు. పుణ్యలోకసా
ధనములైనయు వేద విహిత నిషిద్ధకర్తవ్యములు దెలియుటయిది. ధర్మము

లుబహుసూక్ష్మమైయుండు. నీవు కేవల స్వాధ్యాయపరుండవు. కావునధర్మమెఱుంగవు. తడయక మిథిలానగరమునకరుగుము. అందుజితేంద్రియుడును, సత్యవాదియు, మాతాపితృభక్తుడునైన ధర్మవ్యాధుండనువాడుగలడు. అతండునీకు సకలధర్మములు సెప్పి సంశయచ్ఛేదము జేయును. నామొఱంబ్రిన న్నుండఁబగము. స్త్రీకు బజ్జ్ఞానములేదు. ఎట్టియపరాధము జేసినను సహింపవలయుగదా. అనిన గౌశికుడిట్లనియె. తల్లీ పతివ్రతా మతల్లీ, సద్గుణకల్పవల్లీ, నీమూలమున నామనమునకు శాంతము గలిగె. నాయపరాధములక్షమింపుము. బుద్ధిలేమింజేసి నిన్నుదూలనాడితిని. పోయివచ్చెదను. నీకుమేలగును. అనిమాదేవి ననుమతించి ధర్మవ్యాధుంజూడ మిథిలకేగెను.

శకుంతలకథ.

చంద్రవంశమున నీలుడను రాజునకు రథంతరి యనుకాంతయందు దుష్యంతుఁడను కొమరుడుపుట్టె. అతఁడు పెద్దవాడై యతిధార్మికుఁడయి భూమినేలుచుండె. ఒకనాడా రాజువనమునకు వేటకుజని యనేకమృగాదులవేటాడియలసి యాకలియుదప్పియుగలుగ నయ్యెడ లోనున్న కణ్వమహాముని యాశ్రమమునకేగి యచ్చటజెంగటనున్న కొలకునవిమలజలములద్రావి సేదదేఱి మునింజూడగోరి యాశ్రమములోనికి వచ్చుచుండె. అపుడొకకన్యక యర్ఘ్యంబుంగొని త్వరితగతినివచ్చుచుండె. దానింగని దుష్యంతుండు ఇట్లనె ఓపుణ్యాంగనామణీ, నేనుకణ్వమహామునింగని నమస్కరించుటకు వచ్చుచుంటి. వారెందుబోయిరన్న నక్కన్నె యిట్లనియె. అయ్యా! యామహానుభావు లింతకుమున్నె వనమునకేగిరి. మీరాక నెఱింగిరేని వారిటరాగలరు. వారువచ్చువఱకు మీరిక్కడనుండుడు. మాపూజనంగీకరించి మార్గశ్రమముదీర్చికొనుడు. ఆమాటలకు రాజు సంతసించి సర్వలక్షణములును సౌందర్యమును గల యామందగమనంగని యంగజపరవశుడై యిట్లనియె. యువతీ నీవెవతెవు. ఎవ్వడునీతండ్రి. ఇట్టిసొగసుందనము గలనీవిచటికేలవచ్చితివి. అనిన నయ్యతివ యిట్లనియె. నృపోత్తమా మహాతపస్వియగు కణ్వునికూతుర

ను. ఆసిన రాజు దనమనమున నిట్లని యోచించె. ఇదమునికన్యయేని నా చిత్తమేల దీని యందుదగుల్కొను. దీనిపల్కు నిక్కముగా దీ కణ్వముని జితేంద్రియుడు, బ్రహ్మనిష్ఠుండునని వింటి, నట్టివానికి సంతానమెట్లుగలిగె. ఈవృత్తాంతము దెలిసికొందమని తలచి యతఁడిట్లనియె. కారణాయత్తమాశ్రమమునై యూర్ధ్వరేతస్కుడై యొప్పు కణ్వునికి నీ వెట్లుగలిగితివి. చెప్పుమన్న నప్పలంతి యిట్లులనియె. పుడమిరేడా, నీవునన్నడిగినట్లకొందఱు మునులు మాతండ్రికణ్వునడిగిరి. వారికతఁడిట్లు చెప్పెను.

విశ్వామిత్రుఁడను రాజర్షి తపమాచరింపుచుండ నిందుఁడు జడిసి తనపని పోవునని మేనకను బిలిచి విశ్వామిత్రుని తపోవనమునకరిగి నీనగు మొగమును సొగసును జూపి యతని వశపఱ్చుకొని తపోవిఘ్నమొనర్పుమనిపనిచె. అదియు విశ్వామిత్రుఁడధికతపస్వి, శీఘ్రకోపి, యేమనునో యని భయపడి యెట్టకేలకొప్పుకొని, మోహనవేషము ధరించి, విశ్వామిత్రుఁడున్న చోటికేగి మలయానిలము తనసహాయమునఁ బూవులుగోయుచు, గర్ణానందముగఁ బాడుచు, విహరింపుచుండె. దానిగానము తేనెసోనవలె వీనులసోకె. పుష్పపరిమళము నాసికసోకె. మేనకరూపు గనులఁబాకె. అంత మదనవికారముగలిగి తాలిమిలేమి విశ్వామిత్రుఁడా మనవతితో గ్రీడించె. అంతటనదొకగర్భమున నీబిడ్డంగని యక్కడ విడిచి మేనక నాకమునకేగె. విశ్వామిత్రుఁడుఁ దొండొక తపోవనమునకరిగె. దీని శకుంతములు పెంచినవి. కాన శకుంతలయనఁగఁబరగె. నేను శిష్యగణముం గూడి సమిత్కుశాదిగ్రహణార్థమచ్చటికరిగి దీని గాంచి తెచ్చి పెంచుచుంటినని చెప్పి మఱియునిట్లనియె. అది మొదలు నన్నుఁ గణ్వుఁ డధికప్రీమతో బెంచుచున్నవాఁడు. ఇదియు రాజచంద్రా నా జననవృత్తాంతంబు అని యూరకుండె. అదివిని దుష్యంతుండిట్లు తనలో తలంచె, ఇది రాజకన్యకగాదేని నామానసము దీనియందు సక్తముగాదు. అట్లైన నవశమున నిదిరాజకన్యయేయయ్యె. ఎట్లుగాని వివాహముగాక మానసని తలపుచుండె. శకుంతలయు నయ్యిలాకాంతునందు దగిలి తన మోహముసూచించె. అంత దుష్యంతుఁడయ్యింతికిట్లనియె. ఓలావణ్యవతీ సుకుమారి

కే నారచీరలు శరీరమునదాల్పదగునా? కందమూలాదులుదినదగునా, పర్ణకుటీరములగాపురముదగునా, వనములదిరుగనగునా, నాకుభార్యవయ్యెదవేని నీవు పట్టపుదేవివవుదువు. నాయిష్టముదీర్పుమనుడు, శకుంతలసిగ్గుబడి, తలవాంచి యిట్లనియె. రాజశ్రేష్ఠా ధర్మవేదియు, తపోమహిమాస్పదుడునగు మాతండ్రి గణ్వుడుండ నేనెట్లొప్పికొందు. నీకునాయందనురక్తి గలిగెనేని నాజనకునడుగుము. అతండు నన్నునీకిచ్చి వివాహమొనర్చునేని నాకునుసమ్మతమె. అనినరాజిట్లనియె. ఒరులు తనకుజుట్టాలుగారు. తనకుదానెచుట్టము. తన్నుదానదానమిచ్చుకోవచ్చును. కాబట్టి గాంధర్వవివాహమ్మున నన్ను బరిణయమ్ముగమ్ము. మీతండ్రి గణ్వుండు నొడంబడునన్న శకుంతలనెలనవ్వొలయనిట్లనియె. నీవలన నాయందుగలిగిన కొమరునికి యువరాజ్యపట్టముగట్టుము. నాయయ్యవని విభుడందులకియ్యకొనియె. అపుడు శకుంతలాదుష్యంతులు రోహిణీహిమాంశువులట్లు సమాగమమొందిరి. పిదపదుష్యంతుడో దయితా నిను నాపురికి దేరమంత్రులననిపెదనని రాజధానికేగె. శకుంతలయు దనచేసిన పనికి గణ్వుడలిగి యేమిచేయునో యని మనమున భయముగలిగియుండె. కొంతసేపటికి గణ్వుండువచ్చె. సిగ్గుచేదలవంచికొనియున్న కూతుంజూచి తనదివ్యబోధమున జరిగినసంగతినెల్ల దెలిసి సంతసిలి శకుంతలకిట్లనియె. తల్లీ నీజాతిగుణరూపములకనురూపుడగుపతినిబడసితివి, నీగర్భమున సర్వభూధరణదక్షుండు చక్రవర్తిలక్షణాంకితుండు సుతుండుదయించు, నీసచ్చరితకు మెచ్చితి. ఇష్టమగువరముడుగుమనుడు, శకుంతల తండ్రికిట్లనియె. తండ్రీ నాకుగలుగుకొడుకు దీర్ఘాయురారోగ్యవంతుడును, బలైశ్వర్యయుతుండును. ధర్మాసక్తుండును నగునట్లు వరంబిమ్ము. అనినసతడట్లొసగె. అదిమొదలు గణ్వుడు శకుంతలకు దత్తత్కాలోచితముగబుంసవనాదిగర్భసంస్కారములుచేయుచుండె. ఇట్లుండమూడేండ్లకాపూబోడి కడుపున సార్వభౌమలక్షణాంకితుడయి యొకకుమారుడుపుట్టె. వానికిగణ్వమహాముని జాతకర్మాది సంస్కారములొనర్చుచుండె. భరతుడని నామకరణమొనర్చె. అక్కాలమున వాల్మీక్కపురి

క్కాలరేణి విధానవృద్ధినొందుచుండె. ఆకుఱ్ఱడుచిన్ననాటినుండి సకలదు ష్టమృగముల బట్టియాడుచు గొట్టుచు జంపుచుండె అందుచే బట్టి వానికి దమనుడను పేరు గలిగె. ఇట్లు కొన్నాళ్ళు జరుగ నొకనాడు కణ్వుండు కూ తుం జూచి యిట్లనియె. అమ్మా పతివ్రతవైనను మానవతులుగన్నయిం ట నతేముంట యుచితముగాదు. నీకొడుకుం దోడ్కొని మగనియొద్దకేగు ము. అని తపోవంతులగు తనశిష్యుల గొందఱ సాయమిచ్చి శకుంతలన త్తింటికనుపనిశ్చయించి శిష్యులబిలిచి యిట్లనియె.

ఓశిష్యులారా మీచెలియలు శకుంతలను వెంటబెట్టుకొనిపోయి దు ష్యంతునికొప్పజెప్పిరండు. అనినవారందులకియ్యకొని సర్వదమనుంగూర్చి చికొని శకుంతలందోడుకొని దుష్యంతునిచెంతకరిగిరి. అపుడు దుష్యం తుడు సకలమంత్రిపరివారమిత్రపురోహితాదులంగూడి సామంతరాజు లుగొలువ నిండుగొలువుండె. శిష్యులు రాజుంగనిరి. వారింజూచి రాజూ రకుండె. అట్లుండుటచూచి శకుంతల తనమనమున నిట్లని వితర్కించె. కటకటా నాడీతేడువనమ్మున నన్మోహించి యనురాగమ్ముచూపి యి పుడు కరుణలేనివాడయ్యె. నన్నెఱుగడో కో, మఱచెనో యైశ్వర్యవంతు లకునోరులు తెలియుదురా ఈరాజునకు నాటిమాటలు నేడుగానరావు. ప్రేమలేనిచూపు జూపుచున్నాడు. అనిమనమున బొగులుచు మఱియు ని ట్లనితలచె. లోకమున తెలియనివానికి దెలియజెప్పవచ్చు. ఎఱిగిమఱచిన వానికిజెప్పనచ్చు. ఎఱిగియు నెఱుగని వానివలెనున్నవానికిజెప్పుట బ్ర హ్మకును శక్యముగాదు. అయినవచ్చి యూరకపోవుటతగదు. పూర్వ వృత్తాంతమంతయు జెప్పెద, నిక్కమూరునప్పగించెద. అని నిశ్చయించి యారాజునకిట్లనియె_ ఓభూమినాయకా మున్నొకనాడు నీవువేటకువచ్చి కణ్వమహాముని యాశ్రమమునకు విచ్చేసితివి_ అప్పుడునన్ను మోహిం చి మనమున నన్నుగూడితివి_ నాకిచ్చినవరంబుండవలెంపుము_ ఈబిడ్డడు నీపుత్రుండు_ వీనినీయీరాజ్యాభిషిక్తుం జేయుము_ అనినవిని దుష్యంతుం డిట్లనియె_ ఓచిన్నదానా నిన్ను నేనెఱుగ, నీవెక్కడిదానవో, యీసభ లోనిట్టి యబద్ధములాడనేల_ నీవచ్చినచోటికేగుమ్ము_ అనినవిని శకుంతల

నిట్టూర్పు పుచ్చుచు, గనుదమ్ముల నుండి బాష్పములు ధారగా జాఱ స్తనమండలంబు దడుపుచుండ గొంత సేపాలోచించి దుష్యంతునికిట్లనియె.

ఓ ధర్మాత్ముఁడా! కీర్తిమంతుఁడా, పంచభూతములు ధర్మువు, సంధ్యలు, చంద్ర సూర్యులు, పగలు రాత్రి, యముఁడు, అంతర్వర్తి యగు దేవుండు, నీమనంబును, నీవును నెఱుఁగుదురు. నరుండొనర్చు పుణ్యపాపకర్మములకు వీరెల్లరు సాక్షులు, నీవిచ్చిన వరంబు వీరెల్ల నెఱుఁగుదురు. అనృతమాడుట సేయఁదగదు. నన్నేలికొనుము. పతియనుగుణయు, బతివ్రతయు నగుచు సంతానవతియగు నిల్లాలిం బరిగ్రహించినవానికి హాపరములు లేవు. భార్య గుణవతియయ్యెనేని గృహస్థాశ్రమ ఫలము వానికి సిద్ధించును. కొమరుఁడు గలుగును. కులము నిలుచును. భార్యయన కేవల కామోపభోగోపయోగ్యయె కాదు. వినుము. ధర్మార్థసాధనము. విమల చరితలకు గురువు. సద్గతికి గారణము. మంచిగుణములు బుట్టించుటకు, సంతోషము కలిగించుటకు మూలము. మగనితో సమముగ సుఖదుఃఖము లనుభవించును.

భార్యసన్నిధి నున్న మగని కెట్టి యాపద వచ్చిసందోషదు. సతి పతికర్ధశరీరము గలది. ముందు మృతినొందెనేని పరలోకమున నాథునికొఱకెదురు చూచుచుండు. వెనుక జచ్చెనేని భర్తంజేరును. కాబట్టి యట్టి సాధ్విం గైకొనక యవమానించఁగూడదు. ఇదిగాక తన రేతోరూపమున జీవుండు స్త్రీ గర్భమునం బ్రవేశించు. కావున బుత్రుండు తాన. పున్నామ నరకమునుండి పితరుల రక్షించును. ఉభయకులముల నుద్ధరించును. దీపమునుండి పుట్టిన దీపమునట్లు తండ్రివలన గలిగిన కొడుకు తండ్రివలె నుండును. నీకొడుకు వీనిం జూడుము. వీని గైకొనుము. కవుగిలించికొమ్ము, ముద్దు పెట్టుకొమ్ము. నీకు ముదమ్ము గలుగును. మఱియు నీకొడుకు పుట్టినపుడాకాశవాణి యిట్లనిపల్కె. వినుము. ఈ బాలుఁడు నేలయెల్ల నేలును. నూఱు అశ్వమేధములు సేయును. అని చెప్పెంగావున గుణవంతుని వీనిం గైకొనుము. అసత్యము పలికెదను. బాపఫలంబు లేదు. సహస్ర సంతానములలో నొకడగు మంచినీళ్ళ నూయి యొకటి త్రవ్వించుట మేలట్టి నూతులు నూఱింటికంటె నొక్క యజ్ఞము మేలట్టి యజ్ఞములు నూఱింటికంటె నొక కొమరుని బడయుట మేలు

లు శతంబుకంటె నొక్కసత్యము మేలట్టి యొ సత్యమొక్కప్రక్కను నూ
అయుజ్ఞములొక్కప్రక్కనుంచి తూచితిమేని సత్యము మొగ్గును. కావు
ననోక్షమాధరుడా సత్యమువనాడక కణ్వమహర్షి యాశ్రమమున
నీపలికినపలుకులుదలపుము. నాయందుగరుణింపుము. నీపుత్రునంగీకరిం
పుము. ధర్మేతరకార్యముచేయకుము. మహాతపస్సంపన్నుడగు గాధే
యునకును బవిత్రురాలగు మేనకకును జనించిననేనసత్యమాడుదానగా
ను. అనిన శకుంతల మాటలు విననొల్లక దుష్యంతుడిట్లనియె. ఓయబ
లా! నిన్నునేనెఱుగ. నీవెక్కడిభార్యవు నేనెక్కడిభర్తను. వీడెక్క
డికొడుకు. ఇట్టి దబ్బరలాడుటవలన ఫలములేదు. లోకవిరుద్ధముగ నిటు
లాడక నీయాశ్రమమునకు బొమ్ము. నీవంటిదాని మొగముగనుగొనినమి
గుల పాపముగలుగును. పొమ్మని నిష్ఠురముగబలికె. అంతశకుంతలయ
త్యంతచింతాక్రాంతస్వాంతయై యయ్యయో యేనెంతపాతకురాలన
యితి. భాగ్యహీననైతి. చిన్ననాడె తలిదండ్రులువిడిచిరి. ఇపుడుమగడు
విడిచె. ఇకనాకుదిక్కేది. ఏమిచేయుదు. నేదొలిబామున నేమినోమిననో
ము ఫలమిట్టిదాయెనని యేడ్చుచుండె. తర్వాతకొంతసేపునకు దుఃఖం
బదొరచి నిరాశురాలయి యశ్రువులుదుడిచికొనుచు దైవంబెశరణంబని
బిడ్డనెత్తుకొని పోవసిద్ధపడియుండె. ఆసమయమున నాకాశవాణియిట్లనె.
ఓరాజోత్తమా! యీబాలుడు నీకును శకుంతలకును గలిగినవాడు. ఈనెల
తసాధ్వీరత్నము. దీనివచనము సత్యము. వీరలబరిగ్రహించి నీవిచ్చినవర
ముజరుపుము. అనినవిని రాజచ్చెరువందె. సభనున్నవారందఱు శకుంత
లపతివ్రతాత్వముంబొగడి దేవతలపలుకులకానందించిరి. అపుడుదుష్యం
తుడు, సభాసదులకిట్లనియె. ఈవృత్తాంతము శకుంతలయు నేనుదప్పనొరులె
ఱుగరు. కణ్వాశ్రమమున గాంధర్వవిధిం దీనింబరిగ్రహించితి. సాక్ష్యం
బులేమింజేసి లోకాపవాదభయమున నేనూరకుంటి. ఇపుడు గగనవాణివా
క్యవలన సందియంబుదొలగె, గావున శకుంతలను బుత్రునిబరిగ్రహించెదనని చె
ప్పి కొడుకుంజేరదీసి కౌగలించుకొని శిరంబుమూర్కొని తొడయందుగూ
ర్చుండబెట్టుకొని యానందమునొందె. శకుంతలనెంతయు బ్రేమతో [illegible]

ములోనికిబంపె. పుత్రునికి యౌవరాజ్యపట్టముగట్టిసుఖముగ రాజ్యముచే యుచుండె.

వంజుళకథ.

దక్షిణదేశమందు బాష్కళమనుగ్రామ మొకటిగలదు. అందువిదురుడను బ్రాహ్మణుడొకడుండె. వాడుక్రూరుడు, జారుడు, చోరుడు, పాపియునై యౌవనకాలమగుట వేశ్యాలోలుడయివర్తింపుచుండె. వానిభార్య వంజుళయనునది రూపవతియు యువతియునై యుండి కొంతకాలము కంతుని యుద్రేకము సహించియు దోడివనితలు పతులుగూడుటకుజ్జులూగుచు దెంపుచేసి వెలిచవులరుచి మరగి చరించుచుండె- ఒకనాడువిటుని గూడియుండుట మగండుచూచి పట్టుకొని గట్టిగగొట్టిన నదియిట్లులనియె- నీవుమన్మథబాధసహింపజాలక యౌవనమువనున్న నన్నువదలినీ యిచ్చవచ్చినట్లు వెలవెలదుల గలసిసుఖింపుచుంటివి_ నీశరీరమునట్టిదకాదె నాయొడలును నన్నుమన్నింపుమన్న నప్పాపుడు కొంతపశ్చాత్తాపంబుగలిగి తప్పునాయదియె, మైననాభార్యయందు నాకిష్టమువొడమదని లోదలచికొని దానికిట్లనియె- లలనా నీయిష్టమువచ్చినట్లుపతులతో భోగించి, సొమ్మార్జించి నాకిమ్ము; నేను భోగకామినులకిచ్చి క్రీడింతును. అనియిట్లు వారొడబాటుచేసికొని జారత్వమున జవ్వనంబుంగడిపిరి. కొన్నాళ్ళకు మగడు మృతుడయి ఘోరారణ్యమున బ్రహ్మరాక్షసుడయి యుండె- మఱికొంతకాలమునకు భార్యచచ్చి కైలాసముజేరెను. అక్కడ పార్వతికి సేవసేయుచు నాదేవియనుగ్రహము సంపాదించి తన పెనిమిటిసంగతి నడిగి తెలిసికొని వానినుద్ధరింపుమని పార్వతినివేడెను_ ఆమె కరుణగలిగి తుంబురుంబిలిచి బ్రాహ్మణిభర్తయున్న యడవికిం జని శైవపురాణమును జదివివినిపింపుమనియె- అతడట్లుచేయగొన్నాళ్ళకు బ్రహ్మరాక్షసత్వము దొలగి కైలాసముచేరి భార్యతో గలిసి యుమామహేశ్వరులగొలుచుచుండె- కావున జారత్వమొనరించినను ధర్మప్రజ్ఞబోధనజేసె గనుక నుత్తమలోకము బొందగలిగె. దానికిబాపములేదు- భర్తనుద్ధరించెనది_ భర్తభార్యను వివాహమాడినప్పుడు సాక్షికముగ నొస

చ్చిన ప్రతిజ్ఞను భంగముగా వర్తించినాడు. కావున బాధమునొంది రాక్షసయోనియందుబుట్టినాడు. స్త్రీలకు నెట్టివిషయమందును మగనియాజ్ఞమీరుట శ్రేయోదాయకముగాదు.

శ్రీకృ—నేను రంగడనుగానా! వటపత్రశాయినిగానా భేదమేమి?

భ—అట్లు. విల్లిపుత్తూరనున్న వటపత్రశాయిని విడిచి రంగముననున్న రంగని గోరనేల.

శ్రీకృ—పాలు, పంచదార, నేయి, తేనె, పిండియును వేర్వేఱువస్తువులుగలవు. ప్రత్యేకమువస్తువు రుచియొకలాగు, కొన్నిగలసిన నొకతీరు, నన్నియుగలసిననొకవిధము, పాళ్ళనుబట్టి యింకొకలాగునుండును. అట్లె మూర్తిగుణచేష్టాదులంబట్టి రుచిభేదముండును.

భ—నీవు మహారాజవై భవముతోనుండి సీతంగూడి సాకేతపురమున సింహాసనాసీనుడవయి నిండుకొలువులో జ్ఞానోపదేశము సేయువిధము విన్నవించెద చిత్తగింపుము. నీస్త్రీలోలత్వమందఱకుం దెలియును.

దేవ, రామ, కృష్ణ.

ఉదయమున లేచి స్నానసంధ్యాదినిత్యకృత్యములదీర్చికొని పీతాంబరముధరించి లలాటమున గస్తూరతిలకమ్ముం దాల్చి వక్షమున జందనములందియవుదలదగదగలాడు రత్నకిరీటమును గంఠమునముత్యాల హారమునుకంకణయు చేతులమణిమయకంకణములను వేళ్ళయుంగరములును కటిప్రదేశమున మొలనూలు జరణములగల్లుగల్లుమను నూపురములనుదాల్చి యేతెంచి మణిమయమై బంగరుతో జేయబడిన సింహాసనమునసుందరదరహాసమునకుందోడయి మకరకుండలములకాంతి గండస్థలములబర్వి చూపరులకు హర్షంబుపుట్టింపుచుండ గూర్చుండుదువు. నీవెనుక సీతయు నభిషిక్తయై యొజ్జనిజరీచీరగట్టి నుదుటగస్తూరిబొట్టుపెట్టికుచముల గుంకుమముపూసి మెడమచెక్కిట జవ్వాజిబూసి చేతులకుగంఠమున గంధముబూసి కుడిచెక్కిలికి గాటుకచుక్కబెట్టి.

శ్రీకృ—చుక్కనొక్కప్రక్కబెట్టుటేల.

భ—ఎడమప్రక్కనీవు నిల్లుదువని, విని, చాలిచాలని యూసపచ్చ

రయికతొడిగి.

శ్రీకృ—లక్ష్మికికొదువయేమి. సభలోనికివచ్చునపుడు నిండురవిక యేలతొడగలేదు. రైక లేకనేరాకపోయినదా ?

భ—రయికలేనిసువాసినీని, రైకకలవిధవనుచూడరాదు. 1 తొందర, 2 నీయుద్దేశ్యమట్టిదె, 3 పైపగనుపించినరైక చెలికత్తె తెచ్చినది. ఇంకను ముందుచెప్పెదను. బంగరునగలుకొన్నియె ధరించి.

శ్రీకృ—ఏమి. భ. ఆమెయొడలు బంగారుగాదా. రత్నాభరణాలుకొన్నియెదాల్చి.

శ్రీకృ—ఏమి. భ. ఆమె రత్నముకదా! కన్నులగాటుకనగమే పెట్టి.

శ్రీకృ—ఏమి

భ.—ఆమెకనులకాటుకకన్నులుగావా? వేసవియందుసుగంధపారిజాతాది ప్రసూనములు ముడిచి యాభరణ కుసుమకుంకుమతాంబూలాదికరండాదులు చెలికత్తె పనికత్తెలు తేరమందహాసచంద్రికలకునీముఖోత్పలమువికసింపదర్పకనిశిత శరసన్నిభములగుకటాక్షములనీధైర్యకవచము భేదింపుచు నేతెంచినీయంకతలమునగూర్చుండును. అప్పుడునీకంగదుడుఛత్రముపట్టు. సుగ్రీవుడుసురటియు, విభీషణుడువింజామరయు విసరుదురు. భరతుడుపాదుకలదాల్చును. శత్రుఘ్నుడమ్ములంపొదియుదాల్చును. లక్ష్మణుడుచేతులొగ్గి యేమి యాజ్ఞచేయుదువోయని కనిపెట్టియుండును. పూర్వవృత్తాంతమువేమియడుగుదువోయని జాంబవంతుడు కాచియుండును. మీదంపతులపాదములదగ్గఱ చేతులొగ్గి తప్పవేయక మిమ్ముజూచుచుదన్నుబఱచి హనుమంతుండుండును. నీవునీలమేఘముగను సీతమెఱుపుగనుండును. మెఱుపులో మేఘమున్నదా, మేఘములో మెఱుపున్నదా, యనుభేదము చూచువారికి తోచదు. మీశరీరకాంతిలావణ్యము, నగలనిగనిగలు, చెఱుగవులమొలగులుగలసి యేనూఱుగనుంగవలమోపుధనువునంగలరంగులు పలుతెఱంగులంగనుపించునని సభికులనుకొనెదరు. సీతయనుమెఱుపుగలమేఘమనునీవు సభికులను సస్యమును కృపావృష్టియనునమృతవృష్టిచే, పెంచియమృతమునాస్వాదించునట్లుచే

యుదువు- శీతలమృగంచలములచే సీతాకల్పవల్లి యూరామామాత్రియమైత నసుజూచి సభికులుమనముల నెట్లుదలతురోయనియించుకసిగ్గుగలవై సభి కుల గనుగొనుచు నినుజూచుచు సభలఫలప్రదాయినిదైయుండు. ఆపే రోలగమున సామంతరాజులు మంత్రులు పురోహితులు సేనాపతులు హితులు నటులుగాయకులు కవులు భటులు వందిజనులు మాగధులు చారులు పౌరులు పల్లెలవారు మొదలగువారు కిటకిటలాడుచు గూ ర్చుందురు.నీవు చెప్పినదివినినేర్చికొనుటకు జెవులుకోసికొనిచూపుమీా యి రువురిపై నుంచుచు గనిపెట్టియుందురు. ఇకజ్ఞానోపదేశము సేయనున్న నీ వై ఖరిదెల్పెదను. లోకగురుడనను సర్వజ్ఞత్వమున్నదిగదా. ప్రభుడను గనుకనన్నడ్డపెట్టవారున్నారా యని గర్వమున్నది- వీరాసనమునగూ ర్చుండి యెడమతొడపైని భార్యనెక్కించికొన్నావు- రాజు పెండ్లమునూ ర్యునైన జూడగూడదు. అంతటితోనైనదా, యెడమకేలెడమచంటి పై నుంచితివి, కుడిచేతిలోజ్ఞానముద్రిబట్టితివి.ఎడమచేయి యక్కడనున్న గాని కుడిచేయాడదు. నోరాడదు. చూపునగముసభవారిమీాద సగము సీతమీాద.

శ్లో. ఆలింగ్యవామభాగస్థాం, .జానకీంసవ్యపాణినా
స్ప్రశంతం స్తనయోర్యుగ్మం, జానక్యాస్సవ్యపాణినా.
శ్లో. భ్రాజమానం జ్ఞానముద్రా ధ రం.' పీఠాననేస్థితం
వామాంకన్యస్తసీతాం గ, సంగసంతోషసంభృతం.

ఇట్లు మహారాజసముతో వైభవముతో, ఠీవిలో, టక్కుతో, టె క్కుతో, నొయ్యారముతో నయ్యాసీవుండగానీనుకుమారత్వమునకుదో డు నోటనుండి మాటబయలువెడలునా?

* పదోయొకటి రెండు కుకాలాపములు పలుకుదువు.తర్వాత పై ముక్కరాదు, తోపదు. సీతనడుగుదువు. నినుగనుచుండుటచేతను, సీ యంగస్పర్శమువలనను, నీవుచేయుపనులవలనను ఆలలనకు నోడలుప్పొం గును. గగుర్పొడుచును. పారవశ్యము గలుగును. సాత్వికోదయమగును.

---

* కపటపుబాటఘూడు.

ఏమి చెప్పగలదు. నాపేరేమని యడుగును. తర్వాతవారికి జ్ఞానముగలు గునో లేదో సీతమ్మయు, సుగ్రీవాదులు, హనుమ, లక్ష్మణవిభీషణులు మీయుద్ధతిని జూచుటచేతను, మీశరీరముల చేరికయు, మీదేహముల లావణ్యమును చూచుటచేతను కడుపునిండియుండుదురు. మైమఱపునొందియుందురు. వారిని నేనేమి చెప్పినానని యడిగితే మేమెక్కడనున్నామని వారడుగుదురు. నిన్నెఱుగని వారిదగ్గఱకేగి యడిగెదవేని నీమొగమెఱుగరు. నినుగనగనే యేమిటి యీలాగడుగుచున్నాడందురు. ఏమిచేయుదువు. ఓహో సీలాగే నేనుమరచిపోయినాను. నీకథయనగానే మఱపుగలుగును.

శ్రీకృ—ఏమిటది.

భ—సీతకాళ్ళకులత్తుకతిన్నగ బూయించుకోలేదు.

శ్రీకృ—ఎందుచేత.

భ—తొందర, రాత్రినీచేత బూయించుకొందమని,

శ్రీకృ—శివుడు పార్వతికి బూయునా?

భ—ఎప్పుడు చేతిలోనే యుండును, కాని నీమాట గురుశిష్యులకథలాగున్నది.

శ్రీకృ—అదేమిటి?

భ—వినవలెనా? చెప్పెదవినుము.

ఒక యూరిలో నొకగురువువద్ద నొకశిష్యుడు చదువుకొనుచుండెను. గురువుభార్య, కలహశీల, క్రూరురాలు. పతినిత్కారముచేయునది. మగనిలక్ష్యపెట్టదు. మగడుప్రతిదినము దిట్టుచుండును. భోజనము సగముగువఱకు మగడుదిట్టిన తిట్లకు కోపమాపలేక పులుసుగాచుచున్న చట్టిదెచ్చి మగనితలపైనిబెట్టి పగులగొట్టుచుండును. అదిచూచి శిష్యుడు పండ్లుపటపటగొఱుకుచు లోలోవచ్చినకినుకనణచికొనుచు, నాపెండ్లమయ్యేనేని త్రిప్పిపాలిపెట్టుదును. తెగవేయుదును. నోరెత్తనీయనని యనుకొనుచుండును. కొంతకాలమునకు విద్యాపరిసమాప్తియై గురువునకు దక్షిణనిచ్చి యనుజ్ఞగొని తనయింటికిబోయెను. పెండ్లిచేసికొ

సెను. కొన్నాళ్ళకు భార్య కాపురమునకు నచ్చెను. అది చండి, కలహప్రియ, గయ్యాళి, కోపన, మగనినోరెత్తనియ్యదు. అది గురుభార్యనుమంచిదనిపించెను. ఇట్టి పెండ్లాములో నాద్విజుడు గృహస్థాశ్రమమునీడ్చుచుండెను. శిష్యునిభార్యనుజూడవలెనని గురువుకోరెను. శిష్యుడుతనయింటనున్నపుడు తనభార్యనుగూర్చి యాడెడుమాటలు వినెనుచుండెను. గురునిరమ్మని శిష్యుడునుగోరెను. ఒకనాడు వచ్చెదనని మాటపంపెను. ఆనాడు శిష్యుడుభార్యను బహువిధముల బతిమాలినా ఆతిథ్యవేళకు నోరెత్తకుండునట్లు సమ్మతిపఱచి గురువున కెదురుగ నరిగి యెరగితోడుకొని యింటికివచ్చెను. అప్పటికి భార్యపీటవేయలేదు. కాళ్ళకునీళ్ళుపెట్టలేదు. మగడు కేకలువేయుచు దిట్టుచునుండెభార్యయొండిలో నూలుచింతగింజలెంచి యుంచుకొని మాటకొకగింజ తిట్టునకొకగింజవేసి పాఱవేయుచు గసరుసరుసరుసరాగింజలు చూచికొనుచు నోర్చియుండె. గింజలెంచికొనియుంచుకొనుటమగండెఱుగండు. అది యెప్పుడేమిచేయునోయనుభయముగలవాడై తనగురువువచ్చినాడను సంతోషమును, భార్యతోజేసికొన్న యొడంబడికయు దనకూతముగలిగింపదన మాట సాగుచున్నదన్న యుత్సాహమున గురువుంగూడిస్నానసంధ్యాదులందీర్చి భోజనమునకుం గూర్చుండి, ; ఒండొరులుమాటలాడుకొనుచుండిరి. నడుమ శిష్యుడు భార్యను దిట్టుచు, గసరుచు, దనతిట్టుటయాలస్యమైనపుడు జోడుజోడుగాను వడివడిగను దిట్టుచును కొంతతడవు భోజనమైనది. పులుసు దేనాలస్యముకాగా దిట్టెను. ఆగయ్యాళిగంపవట్టిపైన యొడిమూచుకొని పులుసుదాక దెచ్చి వరునిసిరసున బెట్టికొట్టి 'తేడబ్బ' అని యడిగెను. గురువుదెల్లబోయెను మగడేమేయునే. చూడునాయొడిలో గింజలైపోయినవి. ఆమాటవిని, సంకేతమేర్పడకొనిరని గురువును గింజలొడిలోబోసికొన్నదని శిష్యుడు ననుకొనిరి. భోజనములైనవి. నాతలపైననేకభాండములు భిన్నములైనవికాని నాభార్యయోగ్యురాలగుటచే గుంటకు వెలయఱుగుటలేదయ్యెనని శిష్యునికి జెప్పి యామంత్రించి గురువుతన యింటికిబోయెను. [illegible] అందఱుగురువు [illegible]

రా! బ్రాహ్మణులెల్ల వర్ణములకుగురువు వాల్మీకి, వ్యాసుడు, శుకుడు, క్షత్రియులలో జనకుడు, ఇక్ష్వాకుడు, వైశ్యులలో తులాధారుడు, శూద్రులలో విదురుడు, సూతుడు, చండాలాదులలో కనకడు, చొకామేళుడు, కైశికుడు. కులహీనుడు గురువెట్లగును. గురుత్వము గురుత్వము లేని చోట్లచెల్లదు. శిష్యునిహృత్తాపము హరించువాడు గురువు. విత్తాపహారిగురువుగాడు. ఆసభలో నీవొక్కడవె గురుడవుకాలేదు. అందఱు గురువులయిరి. ఎట్లంటివో, శ్రీరామునిజూడు, సీతనుజూడు, రాముని జూడు, సీతారాములజూడు, మిదేమాటలుపదేశింపుచుసభికులనోకృష్ణ ముగురువులయిరి. ఒక్కక్షణమాత్రమైనను బ్రహ్మమునందు మనస్సు నిశ్చలముగనుండునేని యట్టివాడు సమస్తపుణ్యతీర్థములలోస్నానమాడినవాడు, భూమండలమెల్లదానమిచ్చినవాడు, భూతములన్నిటిని తృప్తిబొందించినవాడు, ఏడుకోట్లమహామంత్రములు జపించినవాడు, తీవ్రమైనతపముసర్చినవాడు, కావున సామాన్యులకు బ్రహ్మజ్ఞానముగలుగదు. గురువుగట్టివాడైనగదా శిష్యునుద్ధరించుట.

శ్రీకృ—రైక మాటముందు చెప్పెదనంటివి. చెప్పు.

భ—మఱచితివికావె. మంచిచోట నడిగితివి. నీమూపు, చెయ్యి, ధ్యానముదానిలోనెయుండె. అందుకే యట్టిరైక దొడిగినది. అట్టిగురువవుదొరికినావు. లోకములో. కన్య, భూ. విద్యాదానములతిదానములు. బ్రహ్మవిద్యయత్యుత్తమము. నీవుపదేశించుటనల్ల మందుడిన్న రాజును మంత్రులును మంతాలోచనజేసి నట్లున్నది.

శ్రీకృ—అదేది.

భ—ఒకదేశమున నొకరాజుగలడు. కౌమారప్రాయముదాటినది. మంత్రిలు నడేయిాడువారు. అందఱునల్ల మందుదిందిరి. ఒకకార్యమునకై మంతాలోచనచేయవలసి మంత్రిలను రేపుప్రొద్దుటరమ్మనిరాజుచెప్పెను. మంత్రిలువచ్చిరి. వారింజూచి రాజు మధ్యాహ్నభోజనమైనపిమ్మట రమ్మనెను అప్పుడువచ్చిరి. ఇప్పుడుబధకముగానున్నది. రాత్రిభుజించి మాట్లుందమనిపంపెను రాత్రివచ్చెను వారువచ్చిరి. వారితో

నిద్రియువచ్చెను. రాజుమంత్రులు ముగ్గురు ఎదురెదురుకుర్చీలు వేసికొని కూర్చుండిరి. పంకవెన్నెలగాయుచుండెను. మంచివాసనతో గూడి చల్లనిగాలివీచుచుండె. నల్లమందు బాగుగపట్టిచ్చినది. ఊ అని ప్రారంభించువటికి అయ్యలకు గూర్కవచ్చె. నిద్రమబ్బునజోగియొక్కరిబోడిబుజ్జలొకరిబుజ్జలకు డీకొనినవి. అప్పుడుదలలెత్తికనుబ్బెదెఱచి మఱలజోయును చుందురు. ఇట్లుకొంతసేపుగాగానే నిద్రవచ్చుచున్నది రేపుప్రొద్దుట నెన్ని పనులున్నను ఆలోచింపవలెను. తప్పదని చెప్పి మంత్రులురాజునులేచిరి. నిత్యమిట్లు జరుగుచుండును. ఇట్లు నీవును ప్రతిదినమును జ్ఞానోపదేశము చేయుచుందువు. సభికులుమెచ్చుకొనుచుందురు. నీకంతేకావలె. వారికంతేకావలె. నీవు నేను గురువులమైనచో మనయుపదేశము వినువారికి మోక్షమెట్లు వచ్చును. నీరామావతార చారిత్రమైనది.

కృష్ణా. రాధాకృష్ణలీలలు చెప్పెదవినుము. రాధ యత్తపోరణమునకుఉత్తదుత్తదెచ్చిపెట్టియుండుగవ్వముంచిదృష్టి నీదివ్యసుందరవిగ్రహముందుంచికులుకుచు గ్రీగంటనినుగనుకొనుచునొయ్యారముతో డెక్కతో డెక్కతో నోడలుత్రిప్పుచు నవ్వుచు చేతులగదల్చుచు జల్లజేయుచున్నది.

శ్రీకృ—తొందరగాను.

భ—ఓహోమరచితిని అవును. నీవామెమొగము నెగదిగజూచుచు నవ్వుచుద్రిప్పలకులుకుచు, గులుకుచున్న నకుండలచలనమునకలరుచునొక యాబోతుందెచ్చి పాలంబిదుకుట్టకు బందము వేయుచుంటివి. పట్టికడవయని యాయమ్మయెఱుగదు. ఆబోతనినీకు తెలియదు. మీయొడల్కైమీరెఱుగరు. మీరుపరస్పరముచూచుకొనుట కేచాలదాయెను కాలము. రాధకు దొందరయేలందువేమొ, త్వరగాబనిచేయుచున్నటుల నత్తకుడోచుటకు బిక్కకుతిరిగనేని నీవుకనుపడవు. నీకుగనుపడదనియె. లేనిచో జగాలు మునిగిపోవా.

శ్రీకృ—నాకులు కేల.

భ—రాధా ముఖసుధాకరబింబ దర్శనవిలంబనమునకు. ఇట్టి రాధాకృష్ణులు మీరు శోకములు ధరింపుచున్నారట. పాపనముచేయుదు

రటు. ఎంతవింత, ఇట్టినీచర్యలు స్త్రీలోలత్వమును దెలుపవా?

శ్రీకృ—నీవు స్త్రీలోలుడవుగావా?

భ—నేను ముసలివాడను. నాభార్యనాకంటె ముదుసలిదైనది.

శ్రీకృ—నేనో.

భ—అందరికంటె పెద్దవాడవె కాని నానాటికి యౌవనమువచ్చుచున్నది,

శ్రీకృ—నీవుముసలివాడవు గావున శృంగారరసరుచినీకు దెలియదు రసములలో శృంగారహాస్యరసములు ముఖ్యములు. శృంగారరసమున కంగనామణులుమూలము. పిండజన్మమునందు యువతులశరీరసౌష్ఠవము ప్రత్యంగసౌందర్యముజూచిన నెట్టివైరాగ్యముగల యోగికైనవిరాళిగొలుపకమానదు. యౌవనమందుండి కాంతలచెంతనున్నవన్నెకానికి మన్మథతాపము గలుగుటబ్బురమా? వ్యాసవాల్మీకి, కాళిదాసాది కవులు శృంగారరసము వర్ణింపలేదా? జయదేవుడు రచించిన యష్టపదులన్నియు శృంగారరసపూరితమేకదా. ఏరసమువర్ణించినపుడా రసాధిదేవతయక్కడనాట్యమాడుచున్నటులుండవలయు. ఆపుస్తకమున నాభాగముగలపుటలుపిండిన నారసముగురియవలె. నీవంటిమూఢులకిది తెలియదు.

భ—కేవలము మూఢుడగాను. నేను శృంగారరసమును శక్తికొలది వర్ణించినాను నీకెల్లపుడు మంగళదేవతా సమాలింగనముంగలుగునట్లు మంగళాశాసనముంజేసితినే.

శ్రీకృ—ఓహో యదియా. యావజ్జీవద్వీపాంతరవాస శిక్షగాదా.

భ—అలుకున్నయమ్మకులుకెక్కువ. నీభావమట్లయినదో, కానీ నిన్ను వెన్నదొంగిలించినందునకు నీతల్లిరోటికి గట్టలేదా? నీవుచేసిననేరమునకు నేనుచేసిన శిక్షచాలదు. అంతకంటె గొప్పశిక్షనాకేమియుగానరాలేదు.

శ్రీకృ—ఇంకను బురాణములు నెరుకకపోతివా.

భ—ఉన్నమట్టునకు వెదకుచునేయున్నాను. పురాణాలుచా

ఆయువు చాలదు తీఱుబడిలేదు.

శ్రీకృ—ఇంకొకరిని సహాయమురమ్మనకపోతినా.

భ—సొంతపనులు మానుకొని నీతప్పులు వెదకుటకు, నీనేరములెంచుటకు దీరుబడిచేసికొని నాకు సాహ్యాముచేయవలెనని వెళ్లేపడువాడింకొకడు లేడు.

శ్రీకృ—నేను జేసిన యంతగొప్పనేరమేమిటి?

భ—చెప్పెదనువినుము. రావణాసురునిజంపినావు దీనికై మాయపన్నంబు ఠరానిపాట్లం బెట్టినావు.

శ్రీకృ—నేను బడలేదా.

భ—నీకు విధాయకము.

శ్రీకృ—నన్నుబట్టి యదియు బడవలసినదే.

భ—రావణుజంపుటకు నీకంతకంటె నుపాయముతోపకపోయినదా.

శ్రీకృ—ఉండును. మొదటనిర్ణయమైయున్నది.

భ—ఆనిర్ణయము మొదటనే బాగుగా జేయరాదా.

శ్రీకృ—దానిపరంపరా సంబంధమట్టిది. దీనికింతగావలెనా.

భ—నీకు జేమపుట్టినట్లయినను లేదుకాని యెప్పుడుగాదిప్పుడు స్థితము తలచుకొన్నచో నాయూనీకార్యములన్నియునెట్టి దిట్టరికైననుశోకము గల్పించును.

శ్రీకృ—అట్టికష్టములేమిటిచెప్పు.

భ—నీవియోగముచేదండ్రి మృతుడయ్యె. తల్లి యరణ్యమునకు నీతోబ్రయాణమయ్యె. తల్లి కైక నీకొడుకు భరతునకే రాజ్యమ్మనిమ్మ. నాకొడుకిక్కడనే యుండనిమ్ము. నీధనధాన్యములక్కఱలేదు. బిచ్చమెత్తుకొని బ్రతుకును. బహుకాలమునకనేక వ్రతములు దానములు పుణ్యములు చేయుగా నొక్కకుమారుడు కలిగినాడు. వానినివిడిచి యుండజాల. ఆపదునాలుగేండ్లిపుడైతే బాగుండునే. సీతంజూచి తల్లి యొండజూచె లేవు పద్మముమట్టికొన్నంజెయ్యగందును: రామునిపదపద్మ స్తముచేయునప్పుడు నానికిబెక్కులు నీకరస్పర్శమునసగుర్యాకోదు. అది

పోకిన నీవ్రేళ్ళకురక్తము వాయును. ఎట్లడవికిబోగలవు. రాలుముండ్లు గుచ్చుకొనునే, మృదులతుగ హంసతూలికాతల్పమందు బరుండుదానవు కర్కశస్థలమున నెట్లు పన్నుండుదువు. దాసీలు చెలికత్తెలు నవ్వులాటలకాడినమాటలకు విసుగుకొందువే. భయంకరకిరాతమృగాదులగర్జనంబు లెట్లువిననోపుదువని యేడ్చె. పౌరులు రామానీవులేని యయోధ్యయరణ్యము. నీతో మేమును వచ్చెదము. లేదాచచ్చెదమని నీవుమరలకున్న నీరథమువెంబడి మిక్కిలి వృద్ధులగు బ్రాహ్మణులునువచ్చిరి. ఇట్లు వెన్నంటివచ్చిన నాగరికులు నిద్రించినపిమ్మట వారినిమోసపుచ్చి రథమునెక్కి తప్పదారినిద్రొక్కి వారినిదప్పించుకొనిపోతివి. నీవువనమునకరుగుటభరతుడువిని సహింపలేక తల్లినిజంపుదునంచు మంధరనుడెగవ్రేయుదునని కోపమునంబరుగుతెత్తి కౌసల్యచే వారింపబడియె. తనకు రాజ్యమక్కఱలేదని నిన్ను నయోధ్యకు దెచ్చెదనని సమస్తసేనతో బౌరులతో జానపదులతో బయలువెడలి గుహునిజూచి నీవుజడలు దాల్చినచోటుజూచి దుఃఖించి తానుజడలుదాల్చి భరద్వాజునిదర్శించె. ఆముని రాముని జంపబోయెదవా యన్న ఖిన్నుడై మునిపాదములపై బడి తనభావముదెలిపి చిత్రకూటమునకేతెంచి నీపర్ణశాలయున్నచోట ధూమముకనగానే నిన్నుజూచుసంభ్రమమునబరుగెత్తెను. నీజడలు నీనారచీరలుచూచి నీవుదర్భాసనంబున గూర్చుండుట జూచి నీయవస్థకు శోకమాపలేక నీదగ్గఱకువచ్చి నీతో మాటాడలేకపోయెనే. సమస్తరాజులుగొలువగా సింహాసనమున గొలువుండి మహావైభవమున రాజ్యమేలదగువాడు ముల్లోకము లేలగలవాడు. ఇట్టిగతినొందెనే యని యేడ్చెనే. అపుడు నీతల్లులు, నీవునీతండ్రికినింగుదీపిణ్యాకము వెట్టగా నయ్యయో చక్రవర్తికిట్టిపిండము లీయబడెనే యని వగచిరి. నీతంజూచి పట్టపుదేవి, లోకమాతమునికాంతంబోలెనుండెనేయనిరి. నేనురాజ్యభరమూనజాల దివ్యమగురాజ్యమునకు నీవకర్తవు. తల్లులు, పౌరులు, మంత్రులు, పురోహితుడు రాజులు నిన్ను వేడుచున్నారు. నేను దమ్ముడను, శిష్యుడను, దాసుడను, నాకోర్కెదీర్చుము, రాజ్యమేలుకొమ్ము అయోధ్యకురమ్ము.

నేను పదునాల్గేండ్లడవిలోనుండెదనని భరతుడు తనశిరము నీపాదములపయిమోపి బాష్పపూర్ణనేత్రుడై నీవొప్పవేని ప్రాయోపవేశమొనర్తునని శోకింపుచుండ భరతునిజూచి తల్లులేడ్వ వారితో నీవును దుఃఖముచే మాటలాడలేకపోతివి. తుదకు భరతుడు నీపాదుకలు తీసికొని వానిపై రాజ్యభారముంచి యేలుటకొడబడి పదియేనవయేడు చొరబడిననాడు నీవురావేని యగ్నింజొత్తునని శపథంబువల్కిపోయి యయోధ్యలోనుండలేక నందిగ్రామమందుండి నీనచ్చుదినమెదురుసూచుచుండె. మాయమ్మసీతమ్మయంత బలగముగలదయ్యు దిక్కుమాలినదానివలె రక్కసుచేతిలో జిక్కి లంకలోనుక్కి రాక్షసస్త్రీలకావలిలోనుండి యేకవస్త్రయై స్నానా, హార, నిద్రాలంకారాదివిహీనయైయుండెగదా. తుదకు రావణునవధించినపుడు నీయొద్దకు దీసికొనిరమ్మని యనరానివినగూడని మాటలంటివి. ఎట్టికఠినుడైన నట్లాడునా. అంతతో బోయినదా, సాకేతపురికేగిన తర్వాత నాపన్నప్రసవయైయుండ నిర్దయుడవై యడవిలోవిడిచి రమ్మంటివిగద. అక్కడబిడ్డలంగని దాసీలు చెలికత్తెలులేక యన్నిపనులకుదానయై సార్వభౌమలక్షణములు గలబిడ్డలంజూచి కటకటంబడి కొడుకులారా మీకుసామ్ములు లేవయ్యె. మీతండ్రి, పినతండ్రులు పినతల్లులు, ముత్తవ్వలు మొదలగువారు! మీముద్దులుచూడనోచనయిరినే, నావంటినిర్భాగ్యరాలికడుపున నేలపుట్టితిరి. మీపుణ్యమెప్పటికైనంబండి తండ్రినిజూతురా, నాతండ్రిచూడగలుగు నాతండ్రులారా యనిపిలపించె. నదులుదాటుచో నీవు సీతమ్మనుగదా తెప్పలగట్టి దాటితివి. మీగుడ్డలుమీరు కదా మూటకట్టికొని తెచ్చుకొంటిరి. మాయమ్మ తనచీరెలు తానెమోసికొనెను. హా యది యెంతకష్టము. ఇట్టి కష్టములకన్నిటికి మూలము నీవెకదా. నీకెంతశిక్ష వేసిన నాదుఃఖముతీరును? అంతటితో బోయినదా. ఆనోటనానోట బెరిగి యీకథనూఱుకోట్లగ్రంథమైనది. అన్నిలోకాలలోను మ్రోగిపోయినది. మహాయుగాలుకూడ శాశ్వతమైనిల్చినది.

శ్రీకృ — సీతకు మిక్కిలి నొప్పిగాయున్నది. సీతనన్నయనరానిమాటలు

నలేదా. పతివ్రత లట్లాడుదురా? మగడుజడుడయిన, గుణహీనుడైన, దరిద్రుడైన, దీనుడయిన మానినిమగని విడుచుట నిందించుటతగదు. నీవు కథలోజెప్పిన గురుశిష్యులభార్యలు పతివ్రతలుగారు. కొడుకుప్రయోజకుడుగాడేని, సొమ్ముసంపాదింపడేనితండ్రిసంతసింపడు. తల్లినిందించును. అట్టివరునిగని బంధువులు మాట్లాడరు. మిత్రులుమోముజూపరు. ఇక భార్య, యదిగోనడపీనుగ వచ్చుచున్నది. పెద్దమ్మయింటికి దొరికినది యని కసరికొట్టుచు నుపచారములు చేయకుందురు. అలసి సొలసి వచ్చినను పెనిమిటింజూడక, భోజనమప్పుడు విమర్శచేయక నీమొగమున మొద్దులు పెట్టుటకు నీపిండమేమి తెచ్చినావని పల్కుదురు. ప్రతిదినముమగనిగనగనే రుసరుసలాడుచు విసుకుకొనుచుందురు. వారు పతివ్రతలుగారు. పతిహంతలు. వారికిగతులులేవు. వారుచేసిననోములు, దానములు ధర్మములు, తీర్థయాత్రలు దేవతాపూజలు, పుణ్యములు వ్యర్థములుపతివ్రతలన శకుంతలాదులు వారికథలువింటివి.

భ—బాగున్నదిగాని, నీచేతగానితనము గప్పిపుచ్చుటకు దుష్టస్త్రీలక్షణములు సీతయందారోపించి పతివ్రతగానను నెపమున మహాపతివ్రతను దూషింపుచున్నావు సీతయాడినదినీకు వెగటయినది. నిన్నడబాయలేక సామమునజెప్పెను. వినవైతివి. అడవికిదీసికొనిపోవైతి. అందుకు నిష్ఠూరాలాడినది మూఢుడవు మూర్ఖుడవు కావున సరసము గ్రహింపలేక యామె యభిప్రాయ మపార్థముసేసికొని నీతెలివి వెలిపుచ్చుచున్నావు.

శ్రీకృ—భర్త యెట్టిబాధలు పెట్టినను భరించినది యుత్తమురాలు. సుమతిదేవి చరిత్రమూడు. మగడుక్రూరుడయి కడునిడుమలపెట్టెనేని పాపమువాడె యనుభవించును. భార్యవాని నుద్ధరించును. వంజులకథచూడు. ధర్మముబాలించుటకై సీతనుగష్టపెట్టితి.

భ— భార్యను దుఃఖపెట్టియా ధర్మమునర్చుట, పాలించుట.

శ్రీకృ—పాలన గడుగష్టము. సృష్టిసంహారములొనర్చుటయంతకష్టముగాదు. ధర్మహాని యయ్యెనేని కులములకట్టెపాల్లుచేయును. ప్రజ

లన్యాయమునకుబోత్తురు. లోకమర్యాద చెడును. రాజునకు బాపముగ లుగును. రాజునకలవిగానియపుడు నేనవతారమెత్తి యధర్మమునూపుమాపి ధర్మము నెలకొల్పుదును. "ధర్మస్యప్రభురచ్యుతః"

భ—శ్లోకములు చాలజదువవచ్చును. అట్లనుష్ఠించుట కష్టము. ఇంతధర్మముగా బాలించుచున్నావు. కావుననే శరణాగతులవిడిచితివి. అబద్ధమున కొడిగట్టితివి. చేతగానిపరుగులెత్తెకు. పెద్దబరువునెత్తినిబెట్టుకోకు. పాలనకార్యము నీవల్లకాదు. తండ్రికొడుకు లేకమయి నీసాత్వికత్వముజూచి ముసలివానిం జేసి నిన్ను నడుమబెట్టినలుపుచున్నారు. ఈపని నాకక్కఱలేదని విడుదలవ్రాసియిమ్ము. అప్పుడు ఎవరికిసంబంధించిన స్థితివారే చేసికొందురు. లేకున్న రెండువిధముల పాలన నీకే కలుగును. ఒకడు సాయంకాలము కాగానే భార్యంగవుంగిలించుకొని నిద్రించును. రెండవవాడు భార్యనుసింహాసనముపై గూర్చుండబెట్టి దినములతో గంతులు వేయును. వారు మహాయుగాలట్లుందురు. నీకునాలుగు నెలలైన నిద్రయుండదు. ఎప్పుడైనను లక్ష్మి మెవ్వకునునిద్రయే. లెమ్మని కొట్టుచుండును.

శ్రీకృ—మెల్లన నన్నుదూషించుచు, నిష్ఠూరాలాడుచు, బుద్ధిచెప్పుచు, కొన్నిరాకడలకు వచ్చుచున్నావు. మర్యాదనుదప్పిన సరసముమంచిది గాదు. శరణుజొచ్చినవానినివిడిచినానని తెలుచుగా జెప్పుచున్నావు. నేనువిడిచిన దెవనిని. నీకుశాంతము లేదు. నోటికివచ్చినట్లు దూషింతువేని హిరణ్య, రావణ, ఘంటాకర్ణాదులగతియే నీకునువచ్చును.

భ—నాకాభయము లేదు మొదటనే చెప్పినాను. నీబెదరింపులకదురను. నాపనినే జేయుచుందును.

శ్రీకృ—నాకుశక్యముగాని పనిలేదు. నీపేరు లేకుండజేయగలను.

భ—నీకట్టిశక్తిగలదనియెఱుగుదు. నాపేరు లేనిచోనీపేరునుండదు.

శ్రీకృ—నిన్ను నరకములో వేసెదను. నీపాపములమితములు,

భ—నరకాపహారిణి నాయందీన మందున్నది. నీయబద్ధము లనుతములు.

శ్రీకృ—తప్పింతువా, ధన్యోస్మి.

భ—వెలగలశిలలపనులలలితము, గట్టినమునగు మాలిదన్నుటచే నొచ్చునని కాలుపిసికినంతమాత్రి సతీఅదయ్యె. అల్లె నాపనియునగును. దుష్టులుంగరాలవేళ్ళచే మొట్టిన మంచిమార్గమునకువత్తురు. గట్టిరట్టుల కొడిగట్టిన దిట్టరులకు మెట్టి యుగ్గలకాలికొట్టులచే గాని మార్దవము గలగదు గదా?

శ్రీకృ—నిన్ను సంసారమునుండి తప్పింపను.

భ—ఎన్నిరాకడలో నన్నంటివికాని, పలుదారులు నీవు దోషిస్కుచున్నావు. అప్పుడును నీతప్పులు చెప్పచునేయుందు.

శ్రీకృ—చెప్పుకో.

భ—ఇదివఱకే చెప్పినాను. ఇంకనుచెప్పెదను. స్త్రీలోలుడవు. ఎప్పుడు భార్యను రొమ్మునవిడువవు. ఏకాదశిలేదు. అమావాస్యలేదు. పర్వములేదు. తండ్రితద్దినములేదు. కావలసినందఱు భార్యలు నీవెట్లస్ఖలితబ్రహ్మచారివైతివి. దినమునకెన్నిమార్లు పెట్టినను తిందువు. ఏమి పెట్టినను తిందువు. తెల్లవాఱుజామున తిందువు. పెట్టనివానిదిపాపము స్నానములేదు సంధ్యలేదు. ఎంగిలికూడు తిందువు ఎట్లునీవుసదోపవాసివి. ఎప్పుడునిద్రయే. ఎపుడు యోగనిద్రయే. నీవస్వాపుడవెట్లు. మాల మాదిగ వేషములు వేసితివి. దొంగపనులుచేసితివి. జారుడవైతివి. ఆడుది విడిచినచేలలు, ముడిచినమాలలు దాల్చితివి. ఇట్టిపనులింకెన్నియున్నవి. అన్నియు విన్ననిన్ను నెన్నుదురా. పన్నగముపయి బన్నుండు నెన్నుండా?

శ్రీకృ—ఇంతేనా, ఇంకనుచెప్పగలవా, చెప్పిచెప్పినా కాలికిబంగారు చెప్పులుచేయించు. బట్టకట్టినంతవఱకే సిగ్గు. నీవుచెప్పినను నాకుభయము లేదు.

భ—నీకు భయముకొఱకు చెప్పుటగాదు. "ధన్యోస్మి" యని యిదివఱకే చెప్పినాను. మాటవరుసకు చెప్పినాను.

శ్రీకృ—పోనీనీకు వైకుంఠమిచ్చెదను. నన్ను వెల్లడిచేయకు.

భ—నీకంతబలవంతమేమి. వచ్చినపుడు రాగలదు వైకుంఠమిచ్చి తివా, కృష్ణుడంతవాడింతవాడు, కొండంతవాడు, దొడ్డవాడింద్రుడు చంద్రుడనిపొగడెద. మఱియు, పూతనంజంపినాడు. మద్దులగూల్చినాడు. కాళియుమర్దించినాడు. గోవర్ధనపర్వతమెత్తినాడు. దావాగ్నిమ్రింగినాడు. మృతులైనవిప్రకుమారులదెచ్చినాడనినీకున్నవిలేనివి ఒకటికినూఱు గల్పించిచెప్పెదను. అయినను నీమాటనేను నమ్మను. ఇప్పుడేమూడుమాటలాడితివి. నీవుస్వతంత్రుడవు. నీనాలుకస్వతంత్రమైనది. తలనటికెదననగలవు. నఱుకగలవు.

శ్రీకృ—అట్టిపనినీకు గలిగినదా.

భ—నీవంటిదైవముదొరికినపుడు దానికభ్యంతరమేమున్నది. జలములబడి మునుగుచు, దేలుచు, అగ్నిచుట్టికాలుచు దేహమునకు జ్వాలలుసోకుచు, కత్తిచేనఱకబడుచు, విషముపెట్టబడినపుడు, రోగముచే గంటగతప్రాణుడై భూశయన మొనర్ప బడినపుడు, ప్రాణముపోక యుండునా?

శ్రీకృ—పోయినదా.

భ—లేదు.

శ్రీకృ—ఎందుచేతనో తెలిసినదా? నేనురక్షించినాను. అట్టికష్టములెగిసను దాలిమిగలిగి యుండవలెను. నన్నునమ్మవలెను.

భ—చచ్చిపోవుచున్నపుడు తాలిమియెట్లు, నిన్నునమ్ముటెల. నిన్ను నీభార్యయే నమ్మలేదు.

శ్రీకృ—ఏమి?

భ—లంకలోనున్నపుడు సీతయాంజనేయుంజూచి, యోహనుమంతుడా రామునిమీద నాశలేదు. శరీరమువిడచెదనని,

క. లేదా రాముడు గొంపో, రాడా నను జూడడనను రక్షింపడా
కాడాదయామయుడుడా, బోడాధర్మంబుతెరువు పురుషోత్తముడే.

శ్రీకృ—లక్ష్మి యోగమి లేనిది. నీవునట్టివాడవు. ఓటమియున నెట్టిదో మొసముబాసింగనుచున్నాడో చెప్పెద. జయదేవచరిత్ర వినుము. జ

యదేవుఁడొకసత్కులమందు జనించినబ్రాహ్మణుడు. వాఁడుమహాభక్తుడు. పండితుడు. కవి. జ్ఞాని. కాంతాకనకములందు నిస్పృహుడు. అతనిమహిమను ఋషులుచాలరు. అతనినొక వైశ్యుడాశ్రయించి పుణ్యకథలు వినుచు జ్ఞానోపదేశమొందుచు కాలక్షేపముచేయుచుండెను. కొన్నాళ్ళకా జయదేవుడింటికి బోదలచి వైశ్యుననుమతివడసి పయనమయ్యెను. జయదేవుడు సొమ్మిచ్చినబుచ్చికోడని వర్తకుడెఱుంగుంగావున నప్పుడు పల్లకీలోని యరలలో వరాలు మాడలు వోసి తనసేవకులనిరువురఁబిలిచి జయదేవునింటికడదింపి, పల్లకిలోడాచిన సొమ్ముజయదేవుని భార్యకిమ్మనిచెప్పి, జయదేవుబల్లకినెక్కించి పంపెను. కొంతదారిలోనికిబోగానే సేవకులకు దురాశగలిగి జయదేవుని కాలుసేతులు నఱికి యడవిలో దిగవిడిచి ధనముదీసికొని పాఱిపోయిరి. అక్కడ నతడాబాధచే మూల్గుచుబడియుండె. అచటికి వేటకువచ్చిన యొక రాజామహానుభావుంజూచి యతనితేజమునకు వెఱఁగంది యిట్టిబాధ యేలగలిగెనని యడిగె. కర్మవశమున వచ్చినదని జయదేవుఁడువలికె. అంతనతని దనపట్టణమునకుంగొంపోయి పెక్కులుపచారములు చేయింపుచుండెను. కొన్నాళ్ళకా గాయములుమానెను. ఆరాజు జయదేవునిదనయొద్దనుంచుకొని యాయనవలన బురాణములువినుచుండెను. ఆరాజునుమిగులధర్మాత్ముడును, భక్తుడు, గావున భాగవతకైంకర్యముకై తనరొక్కమెల్లగొల్లపెట్టుచుండె. భగవంతునికంటె భగవద్భక్తులెక్కువవారుగారా? జయదేవుని సొమ్ముహరించినదొంగలు, దారిలో దొంగలవలన దమవిత్తము దొంగిలింపబడి వర్తకునికడకేగిన దమవృత్తము దెలియునని జడిసి దేశముల్ద్రిమ్మరులయి జయదేవుడున్న రాజునగరికివచ్చిరి. ఆరాజు ధర్మముసేయునపుడు జయదేవుని సమ్మతినొంది చేయుచుండును. వీరినిద్దఱంజూచి జయదేవుడు సంతసించిరాజుతో వీరిద్దరుమహనీయులు గొప్పగానాదరింపుమని చెప్పె. ఆరాజువీరిదివఱకు వచ్చినభక్తులకంటె నెక్కువవారని గౌరవించి వారిని గొన్నాళ్ళు తననగరమునను ంచుమని వినయమునవేడెను. వారుండినగాని తాము వెనుకజేసిన యప

కారణమునకై జయదేవుడు రాజుతో జెప్పి దండన సేయించునని భయపడి దినదినము కృశింపుచుండిరి. అట్టివారిం జూడగా రాజునకు వెలుపుదోచి మీరిట్లుండ గారణమేమని జయదేవునడిగెను. అతడాలోచించి వీరు దేశముల దిరుగుచుండువారు. ఒక్కచోట నుండుటచే భీతిగలిగె. కావున నిక వీరిని సత్కరించి పంపుమనియె. అంత రాజు వారికి వలసినంత ద్రవ్యమిచ్చి రథమెక్కించి వారు కోరినచోట దింపిరమ్మని భటులకు జెప్పి పంపెను. త్రోవలో సేవకులా వంచకుల వీక్షించి యయ్యా మా యొడయడేకి నిట్టి సత్కారము జేయుచున్నాడు. మీయెడ నిట్లొనర్ప గారణమేమనుచు వారలిట్లనిరి. మేము పూర్వమందొక రాజునొద్ద సేవకులమైయుండగా నీజయదేవుడక్కడనుండెను. ఒకనాడు గొప్ప నేరము చేసెను. అందుకై రాజీయనకు మరణదండన విధించెను. మేమితని వధింపక విడిచితిమి. ఆవిశ్వాసమున నతడిప్పుడు మమ్మాదరించినాడని చెప్పిరి. ఈద్రోహుల మాటలసత్యములు గావున వేగము భూమి బ్రద్దలయి యరదము తోవారిని లోపలకీడ్చుకొనిపోయె. అదిచూచి రాజభటులచ్చెరువుపడిపోయి రాజునకీ సంగతి చెప్పిరి

రాజు జయదేవుని దోడ్కొని భటులతో రథము పూడినచోటికి వచ్చెను. అపుడు జయదేవుడు మిగుల దుఃఖించి పుండరీకాక్షా యాపద్బాంధవా నీవు సర్వసముడవు, వీరల నిట్లు చేయ న్యాయమా రక్షింపుమనె. అంత రథము భూమినుండి బయటికి వచ్చెను. దొంగలిరువురు శరీరములు దొరగి దివ్యవిగ్రహులై, విమానారూఢులై జయదేవుం గని స్వామీ మహాత్మా నీకెగ్గు చేసిన మహాపాపులకు లగ్గు సేసితివి. సద్గతి గలిగించితివి. నిన్ను గొనియాడలేము. సెలవిమ్మని కేల్మోడ్చి వైకుంఠమునకేగిరి. అపుడు జయదేవునికి నేను బ్రత్యక్షమై కరచరణములిచ్చితి. కావున భక్తుడా యోగి మీయునగా జయదేవునికే చెప్పవలెను. మఱియు నీకథవలన దెలిసిన విషయములు వినుము. అన్యాయాపహృత రక్షకులు నశించిరి. అన్యాయార్జితము నశించెను. పాపము దాగదు. విశేషమైనందున ఈజన్మమునందే ఫలించె. భగవద్భక్తుల దయయపారము. దానివలన గలిగిన ఫలమనంతము. శాంతగుణమును